




# న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 45 వెల : 4 మంగళవారం 28 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


### ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక

# ఎన్‌సిసి ర్యాలీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన




**న్యూఢిల్లీ,జనవరి27:**ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేం ద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొం టున్న సమస్యలను తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరి గిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ క్యాడెట్లు కొనసాగిం చాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాస ంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యవత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతరాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుం టుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపం చంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజే షన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజి మెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

### ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం

**రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల**



**హైదరాబాద్,జనవరి27:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ది కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది.÷ూసతి అరజీతిబిజీనాజీ: విద్యార్థులకు నాసిరకం భోజనం.. తీరు మార్చుకోని సెంట్రల్ కిచెన్ సిబ్బందిఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది.

### కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

## మోదీ సర్కార్‌కు వ్యాపారులే ముఖ్యం

**జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో రాహుల్**



**ఇండోర్,జనవరి27:** కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలో ఉన్న తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు, ఓబీసీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని అన్నారు. సోమవారం ఇండోర్ లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యమని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తోందని అన్నారు. స్వాతంత్రోద్యమాన్ని అవమానపర్చేలా ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అమిత్ షా సాక్షాత్తూ పార్లమెంటులోనే అంబేద్కర్ ను అవమాన పర్చారని అన్నారు. దేశంలో 90శాతం మందికి చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని, జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. రిజర్వేషన్లలో ముఖ్యంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు.

### రాజ్యాంగ పరిరక్షణకు తామంతా పోరాడుతున్నాం

## రాహుల్ వెన్నంటి నడుస్తున్నాం

**ఇండోర్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి**



**ఇండోర్,జనవరి27:** రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇండోర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

### హామీల అమలుకు జెఎసి సమ్మె నోటీసు



**హైదరాబాద్,జనవరి27:**తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు. ' మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలి. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయి. వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించడం లేదు. యూనియన్లు రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారు.' అని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు.

### మీ పథకాలకు మీరు ఏమైనా

## పేర్లు పెట్టుకోండి

**హైదరాబాద్,జనవరి27:** మీ పథ కాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమ వారం ఆయన



మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

### మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**సిఎస్‌కు నివేదిక ఇచ్చిన విద్యా కమిషన్**

**హైదరాబాద్,జనవరి27:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోన్న మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు చేయాల్సి ఉందని విద్యా కమిషన్ అభిప్రాయపడింది. నాణ్యమైన భోజనం పెట్టాలని కోరింది. ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వెలుగు చూసిన ఫుడ్ పాయిజన్ ఘటనలను దృష్టిలో ఉంచుకుని.. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను విద్యా కమిషన్ సందర్శించింది. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన.. తదితర అంశాలను కమిషన్ పరిశీలించి ఓ నివేదికను రూపొందించింది. సీఎస్ శాంతికుమారికి కమిషన్ ఛైర్మన్ ఆకు నూరి మురళి, సభ్యులు నివేదిక అందించారు. నివేదికలో ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూలో చేయాల్సిన మార్పులపై నివేదికలో పలు సూచనలు చేసింది. 'వారం వారం బిల్లులను చెల్లించాలి. ఇంటర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలి.

## రైతు ఖాతాల్లోకి రైతు భరోసా జమ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**హైదరాబాద్,జనవరి27:** రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తుమ్మల నాగేశ ్వరరావు తెలిపారు. తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్ము విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సొమవారం రాష్ట్ర వ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు గాను రూ.530 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ఇస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రోజు 15,414 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల చెప్పారు. 'కొత్త కార్డుల్లో 51,912 మందికి



ఫిబ్రవరి నుంచి రేషన్ పంపిణీ చేస్తాం. తొలి రోజు మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. పాత రేషన్ కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది పేర్లు చేర్చారు. 501 గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభమైంది. మొదటి రోజు 20,336 మంది భూమిలేని కూలీలకు నిధులు విడుదలయ్యాయి' అని తెలిపారు. ఈ ఏడాది రైతుభరోసా కింద ప్రతి ఎకరాకు రూ.12 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మలచెప్పారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రెండు విడతలుగా రూ.12 వేలు ఇస్తామని పేర్కొన్నారు. రైతులకు యాసంగికి పెట్టుబడి సాయం, కూలీలకు రూ.6 వేలు ఖాతాల్లో పడతాయని వివరిం చారు. సోమవారం నుంచి బ్యాంకుల్లో నగదు తీసుకోవచ్చన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నా రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామన్నారు. అందుకు రూ.21 వేల కోట్లు చెల్లించామని ప్రకటించారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన అందరికీ పథకాలు వస్తాయని స్పష్టం చేశారు

### కుంభమేళాలో స్నానం

## చేసినా పాపం పోదు మోడీ

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,జనవరి27:** మహాకుం భమేళా సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ



మంత్రి అమిత్‌షా గంగా నదిలో మునిగితే కచ్చితంగా నరకానికే వెళ్తారు అని కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్య లు చేశారు. నేడు అమిత్ షా మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన మహాకుంభమేళాకు ప్రధాని మోడీ రానున్నారు. ఈ సందర్భంగా ఖర్గే సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'గంగానదిలో స్నానం చేయడం వల్ల పేదరికం పోతుందా? అది ఆహారాన్ని అందిస్తుందా? నేను ఎవరి విశ్వాసాన్ని దెబ్బతీయాలని అనుకోవడం లేదు. నా మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే నేను క్షమాపణలు కోరుతున్నాను. కానీ పిల్లలు ఆకలితో చనిపోతున్నప్పుడు, పాఠశాలకు వెళ్లలేకపోతున్నప్పుడు, కార్మికులకు జీతం అందనప్పుడు, బిజెపి నేతలు గంగలో స్నానం చేయడానికి పోటీపడుతున్నారు.

### ట్రంప్ సంతకంతో ఫోన్

# ట్యాపింగ్‌లో కొత్త ట్విస్ట్



**హైదరాబాద్,జనవరి27:**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంతకంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు తిరగనుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతోపాటు శ్రవణ్ రావులను అమెరికా ప్రభుత్వం డిపోర్ట్ చేయనుంది. అమెరికాలో వలసదారులు, క్రిమినల్ కేసులో నిందితులను ఆయా దేశాలకు అప్పగించాలని ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు రిమైండర్స్ లెటర్లను హైదరాబాద్ పోలీసులు పంపనున్నారు. ఇప్పటికే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు కోర్ట్ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. వీరిద్దరిని ఇండియాకు రప్పించేందుకు తాజా పరిస్థితిని అనుకూలంగా మార్చుకునేందుకు పోలీస్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. వీరిపై బ్లూ, రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. పాస్‌పోర్టు రద్దు, రెండు దేశాల మధ్య నేరస్తుల ఒప్పందం సంబంధించిన లేఖలను పోలీసులు మరోసారి పంపనున్నారు. ఇప్పటికే ఇద్దరిపై ఎల్ఓసీలు జారీ చేయడంతో ఇండియాలో అడుగుపెట్టగానే హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రైల్వే జీఎం ను కలిసిన ఎమ్మెల్యేలు,ఎంపీ



**హైదరాబాద్ :** కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు,కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యేలు.. హైదరాబాద్ సికింద్రాబాద్ రైల్వే భవన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జీఎం అరుణ్ కుమార్ జైన్ , ఉదయ్ నాథ్ కోట్ల ని మర్యాదపూర్వకంగా కలసిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య...

## పేకాట ఆడుతున్న స్తవరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి



**వరంగల్..** కరీమాబాద్ ప్రాంతంలో పేకాట ఆడుతున్న స్తవరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు.. పేకాట ఆడుతుండగా ఏడుగురిని అదుపులోకి తీసుకొని,వారి వద్ద 5 మొబైల్ ఫోన్లో, రూ 35750/- నగదు స్వాధీనం చేసుకొని, నిందితులను మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించామని టాస్క్ ఫోర్స్ సీఐ పవన్ తెలిపారు..

## వరంగల్ రోడ్డు ప్రమాద ఘటనపై CM రేవంత్ దిగ్భ్రాంతి



**వరంగల్ :** వరంగల్ జిల్లా మామునూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆ జిల్లా కలెక్టర్‌ను, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందారు. మృతుల్లో నలుగురు మహిళలు సహా, ఓ బాలుడు ఉన్నాడు

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



**మంథని, జనవరి -27(న్యూస్ 9):**మహిళలు స్వశక్తితో ఉపాధి అవకాశాలు అందుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ సౌత్ ఇండియా డిప్యూటీ మేనేజర్ టి రాజ్ కుమార్ అన్నారు.సోమవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో ఉషా ఇంటర్నేషనల్ కంపెని, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉషా కంపెనీ సి.ఎస్.ఆర్ ప్రోగ్రాం ద్వారా 13 లక్షల మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశామని ఎంతోమంది కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లో ఉండి ఉపాధి పొందుతూ అనేకులకు ఉపాధి కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలు ఎం.ఎస్.ఎం.ఈ రిజిస్ట్రేషన్ పొంది ముద్ర లోన్లు అందుకొని పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఆయన కోరారు. మంథనిలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో 15 మందికి శిక్షణ ఇప్పించి ధ్రువీకరణ పత్రం తో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా డాక్టర్ వల్లూరి ప్రభాకర్, మేకల మల్లేశం, ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయిచి ప్రిఫెక్చర్ తో ద్వైపాక్షిక సంబంధాలకు ఆహ్వానం

### ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మంథని, చేరాలరవిందర్, జనవరి -27( న్యూస్ 9):**

జపాన్ లోని అయిచి రాష్ట్రం (ప్రిఫెక్చర్) తో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు తెలంగాణా ఆహ్వానం పలుకుతోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సోమవారం నాడు తనతో భేటీ అయిన జపాన్ లోని అయిచి ప్రిఫెక్షర్ ప్రతినిధులతో ఆయన సచివాలయంలో మాట్లాడారు. రెండు రాష్ట్రాలు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో పరస్పరం సహరించుకోవాలని శ్రీధర్ బాబు సూచించారు. అయిచీ రాష్ట్రం టొయోటా కార్ల పరిశ్రమతో పాటు, ఏరోస్పేస్, ఆటోమొబైల్, రోబోటిక్స్, యంత్ర పరికరాల తయారీలో అగ్రగామిగా ఉంది. ఇటీవలే ఆ రాష్ట్రం 'స్టేషన్ ఏఐ' పేరుతో జపాన్ లోనే అతిపెద్ద అంకుర సంస్థల ఇన్ క్యుబేషన్ కేంద్రాన్ని ప్రారంభించింది. తెలంగాణా రాష్ట్రంలోని టీ హబ్ కూడా అంకుర సంస్థల ప్రోత్సాహంలో దేశంలో ప్రముఖంగా నిలుస్తోందని ఐటి మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అయిచీ



అసెంబ్లీ సభ్యుడు, ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన హిరోహిటో కొండో 2026 లో తమ రాష్ట్రంలో జరిగే 20 వ ఏషియా క్రీడలకు మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించారు. అక్కడి గిబ్లి యానిమేషన్ పార్క్ ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆహ్వానిస్తోందని కొండో మంత్రి దృష్టికి తెచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలతో ఇరు ప్రాంతాలు ప్రయోజనం పొందేలా సహకారం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో ఇండోబాక్స్ ఇండియా ఎండీ దైసుకే టాంజీ, షిన్యా సుకాడా, నాచారంలోని సపల ఆర్గానిక్స్ సిఇఓ పైడి ఎల్లారెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డా. వి. నర్సింహాచార్యులు, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టిజిఐఐసి ఎండీ డా. విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్, జనవరి- 27 ( న్యూస్ 9):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం నగర కార్పొరేషన్ పాలకవర్గం కాలపరిమితి జనవరి 26 ,2025 న ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ , రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## కుంభమేళాలో ఆ రోజు ఎంతో పవిత్రం

**ప్రయాగ్‌రాజ్ :**ఈసారి జరుగుతున్న మహాకుంభమేళా అత్యంత పవిత్రమైనది.144 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జరిగే అరుదైన ఖగోళ అమరిక ద్వారా వచ్చిన ఈ కుంభమేళా ఆధ్యాత్మికపరంగా ఎంతో విశిష్టమైనది. మహా కుంభమేళా సమయంలో అమృత స్నానానికి అత్యంత ప్రాముఖ్యతమైనది. కుంభమేళా పూర్తయ్యేలోగా 6 అమృత స్నానాలు ఉంటాయి. ప్రతి ఒక్కదానిని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ప్రత్యేకమైన రోజులలో రావడమే ఇందుకు కారణం. మకర సంక్రాంతి నాడు జరిగిన అమృత స్నాన్‌తో సమానంగా మౌని అమావాస్య అమృత స్నాన్‌ను పరిగణిస్తారు. ఈ రోజున ఋషులు, సాధువులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. అందుకే ఈ అమృత స్నాన్ సమయంలోనే నాగ సాధువులకు దీక్ష కూడా ఇస్తారు. అదే మౌని అమావాస్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. మౌని అమావాస్య 2025 జనవరి 29న జరుపుకుంటారు. ఈ రోజునే మహాకుంభమేళాలో రెండవ అమృత స్నాన్ జరుగుతుంది. కుంభమేళా సమయంలో అమృత స్నానం ఆచరించడాన్ని అత్యంత పవిత్రమైనదిగా విశ్వసిస్తారు. మౌని అమావాస్య రోజుకు జరిగే అమృతస్నాన్‌కు మరింత ప్రాముఖ్యత ఉంది. అందువల్ల ఈ రోజున మహాకుంభ సమయంలో త్రివేణి సంగమంలోని పవిత్ర జలాలతో స్నానం చేయడాన్ని అమృతతుల్యంగా భావిస్తారు. హిందూ పురాణాలు ప్రకారం మౌని అమావాస్య నాడు అమృత స్నానం చేయడాన్ని అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజున నాగ సాధువులు దండి కింద దీక్షను స్వీకరిస్తారు. మౌని అమావాస్య రోజున చంద్రుడిని పూజించడం వల్ల జాతకం బలపడుతుందని నమ్ముతారు. ఈ ప్రత్యేక సందర్భంలో పితృ పూజ చేసి పూర్వీకులను గౌరవిస్తే వారి ఆశీర్వాదాలు దక్కి కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. శివుని ఆరాధనకు, తాంత్రిక అభ్యాసాలు, మంత్ర సాధన, మంత్రాలను పఠించడానికి అత్యంత పవిత్రమైన రోజు ఇదే.

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు పోటెత్తుతున్నారు.

## రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్

### - యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తి
### - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**విజయవాడ :** అయిదేళ్ల వైసీపీ అరాచక పాలనపై సమరశంఖం పూరించి, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై రెండేళ్లు పూర్తయిందని, రాష్ట్రంలో 5 కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారని, ఉద్యోగాల్లేక నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టా డుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభా రంగా మారిన సామాన్య జనం, ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతా భావం, నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడు తున్న ప్రజలకు నేనున్నానంటూ యువనేత నారా లోకేష్ ఆనాడు జనంలోకి వెళ్లారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందని . ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణ విజయం సాధించిందన్నారుగత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించిందని ఆమె వివరించారు.రాయలసీమలో రికార్డు సృష్టించిన యువగళంయాత్రను అడ్డుకునేందుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టిడిపి కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపిందని, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తూర్పుగోదావరి వరకు యువగళం పాద యాత్రను అడ్డుకునేందుకు ఆనాటి అధికారపార్టీ చేయని కుట్రలు మరచిపోలేనివి అన్నారు. అయినా ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వైసిపి ముష్కరమూకల వల్లకాలేదని, చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారు జాము 3.30వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్ పై నెలకొన్న అభిమానంతోపాటు అప్పటి అరాచక ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతకు అద్దం పట్టిందని, యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికార పార్టీలో ప్రకంపనలు చెలరేగాయని, గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారని బైరెడ్డి శబరి వివరించారు.124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో యువగళం పాదయాత్ర కొనసాగిందని, అనుక్షణం ప్రజల్లో మమేక మవుతూ యువనేత పాదయాత్ర సాగిందని, రాయలసీమలో యువగళానికి లభించిన అపూర్వస్పందన ఆనాటి అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేసిందన్నారు . పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉక్కుసంకల్పంతో సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వారి తరం కాలేదన్నారు. హామీల అమలుదిశగా ప్రజాప్రభు త్వం అడుగులు : సుదీర్ఘ యువగళం పాదయా త్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థు లు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారని, ముఖ్యంగా సీమ ప్రజల కోసం కడపలో మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్ ను ప్రకటించారన్నారు. యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రతిబింబిస్తూ ఎన్ డిఎ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించిందని . పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోందని, కొత్తప్రభుత్వం కొలువుదీరిన తొలిరోజునే మెగా డిఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చాక యువతకు అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోందని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4 లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయని, మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్స్ మిట్టల్ %ఒ% నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన యువనేత లోకేష్ ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారన్నారు. పోలీసు వలయాలు, పరదాల మాటున కాకుండా అనుక్షణం ప్రజల్లో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకునే వాడే ప్రజానాయకుడని ఆచరాత్మకంగా నిరూపిస్తున్న యువకెరటం నారా లోకేష్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశంశించారు.

## మావోయిస్టులకు కాలం చెల్లిందా ?

మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో వరుసబెట్టి నేతలు నేలకు ఒరిగారు. కేంద్రం కూడా మావోల అణచివేతకు పకడ్బందీ వ్యూహంతో అడుగులు వేస్తోంది. ప్రజల్లో వారికి స్థానం లేకపోవడం కూడా అణచివేతకు వ్యతిరేకత రావడం లేదు. ఎన్‌కౌంటర్లు జరిగినా పెద్దగా స్పందన రావడం లేదు. ఇకపోతేగతంలో తెలంగాణ, ఎపిల్లో వారి పట్టుబాగా ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ రెండు రాష్ట్రాల్లో పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయి. కేవలం ఛత్తీస్‌ఘడ్‌లో మా÷-తరమే కొంత ప్రభావం చూపుతున్నారు. అదికూడా అడవులకే పరిమితం కావడం, అడపాదడపా చిన్నాచితకగా కార్యక్రమాలు చేపట్టడం వంటివి చేస్తున్నారు. అడవిచుట్టూ ఉన్న గిరిజనులు కూడా తుపాకులకు భయపడి వారికి సలాం కొడుతున్నారు. అయితే ఎన్‌కౌంటర్లలో అందరూ నేలకు ఒరిగినా ఒక్క గిరిజనులు లేదా గిరిజన ప్రజలు కన్నీరు కార్చడం లేదు. కారణమేమంటే మావోలు ప్రజలతో సంబంధాలను వదులుకున్నారు.

ప్రజలకు దూరంగా ఉంటున్నారు. ప్రజా ఉద్యమాలు ఆగిపయాయి. ప్రజల పక్షాన కొట్లాడడం లేదు. అందుకే మావోయిస్టు పార్టీ చివరి శ్వాస తీసుకుంటున్నది.నక్సలైట్ విముక్త భారత్ కోసం సాయుధ బలగాలు అత్యంత ధైర్యసాహసాలతో వందలాదిమంది మావోయిస్టులను నేల కూల్చారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణ స్పందన ఇది. మావోయిస్టు లకు ఇక స్థానం లేదని, నక్సలిజం అంతరించిందని అన్నారు. తుపాకీతో రాజ్యం సాధించడం కల్ల అని తెలిపోయింది. భారత సైన్యం పెద్ద ఎత్తున విరుచుకుపడుతున్న నేపథ్యంలో మావోయిస్టులు భారీ మూల్యం చెల్లించుకోకతప్పడం లేదు. దేశ సైనిక సంపత్తి,టెక్నాలజీ, ఇతర వనరులతో పోల్చితే మావోయిస్టు పార్టీకి ఉన్న బలం చాలా తక్కువని చెప్పక తప్పదు. అలాగే బయట దేశాల నుంచి అందే సహాయం కూడా బాగా తగ్గిపోయింది. రిక్రూట్‌మెంట్ కూడా ఆగిపోయింది. యువత ఉద్యోగాన్వేషణలో పడింది. చచ్చి ఇసాధించేకన్నా బతికుండగానే సాధించుకోవాలన్న పట్టుదలతో యువత కెరీర్‌పై దృష్టి పెట్టింది. నాటి పీపుల్స్ వార్... మావోయిస్టు పార్టీగా మారాక 'సైనికీకరణ'కు ప్రాధాన్యం పెరిగింది. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఏర్పాటు, కంపెనీలు, బెటాలియన్లు, ప్లాటూన్లు పెరిగాయి. దట్టమైన అడవుల్లో, సురక్షిత, దుర్భేద్యమైన ప్రాంతాల్లో మాత్రమే మావోయిస్టు గెరిల్లా ఆర్మీ సంచారం సాధ్యం. అందుకే మావోయిస్టులు ఛత్తీస్ గఢ్‌లోని అబూజ్‌మడ్‌ను బేస్ క్యాంపుగా మార్చుకొని సాయుధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అబూజ్ మడ్ అడవుల్లోకి ప్రభుత్వం వరుస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం అట్టుడుకుతోంది. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సరిహద్దుల్లో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో కనీసం 27మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి ఉన్నారు. ఆయన తలపై కోటి రూపాయల నజరానా ఉంది. నిఘా వర్గాల పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్‌ఒడిశాకు చెందిన సంయుక్త బలగాలు గరియాబంద్ జిల్లా పరిధిలోని కులహాడీ ఘాట్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఛత్తీస్‌గఢ్‌ఒడిశా సంయుక్త బృందాలు ఈ 30, సిఆర్‌పిఎఫ్, కోబ్రా 25 బెటాలియన్‌కు చెందిన జవాన్లు, సిఆర్‌పిఎఫ్ 65, 201 బెటాలియన్‌తో పాటు ఎస్‌ఓజి నువ్వా పాడ బృందం సెర్చింగ్ ఆపరేషన్ చేపట్టాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య అడపదడపా కాల్పులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ సమయంలో ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్‌తో పాటు పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా మావోయిస్టు సంస్థ అధిపతి, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగింది. ఈ ఎన్‌కౌంటర్‌తో నక్సలిజానికి మరో గట్టి దెబ్బ తగిలిందని, నక్సల్స్ రహిత భారత్ నిర్మాణంలో భద్రతా బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. సిఆర్‌పిఎఫ్, ఎస్‌ఓజి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఒడిశా -ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్‌లో 27 మంది నక్సలైట్లను మట్టుబెట్టారని అన్నారు. నక్సల్స్ రహిత భారతదేశం కోసం మన సంకల్పం, మన భద్రతా దళాల ఉమ్మడి ప్రయత్నాలతో నక్సలిజం తుదిశ్వాస విడిచిందంటూ తన వ్యాఖ్యానించారు. 2026 మార్చికల్లా చత్తీస్‌గఢ్ నక్సల్స్ రహిత రాష్ట్రం కాగలదని రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ అన్నారు. పోలీసులు, సీఆర్ పీఎఫ్ జవాన్ల సాహసం వల్లనే ఇది సాధ్యమవుతోందని చెబుతూ వారికి శాల్యూల్ అన్నారు. నిరుడు వివిధ ఎన్ కౌంటర్లలో దాదాపు 219 మంది నక్సల్స్ హతమయ్యారు. ఇకపోతే ఇండియాలో మావోయిస్టు పార్టీ 'నూతన ప్రజాస్వామిక విప్లవ' లక్ష్యాన్ని చేరుకోగలదన్న ఆశలు ఎప్పుడో అడుగంటాయి. అందుకు తగిన వాతావరణం కూడా లేకుండా పోయింది. ప్రజలంతా సొంతంగా భూమికోసం, భుక్తి కోసం పోరాడుతున్నారు. వారికి అండగా మావోయిస్టులు ఎక్కడా కానరావడం లేదు. తాజా పరిస్థితుల్లో ఉనికి అన్నది మావోయిస్టులకు ఒక సవాల్ అని చెప్పక తప్పదు. తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం వస్తుందన్న నినాదానికి కాలం చెల్లింది. విప్లవ యుద్ధం అనేది ప్రజలను సమీకరించడం ద్వారా, వారిపై ఆధారపడటం ద్వారా మాత్రమే సాధించగలం. అయితే ఈ దేశంలో మావోయిస్టు పార్టీ చేస్తున్న పోరాటాల్లో ప్రజల భాగస్వామ్యం లేకుండా పోయింది. ప్రజలతో సంబంధం లేకుండా చేస్తున్న పోరాటాలకు కాలం లేదన్న విషయం బలపడిపోయింది. చెల్లదని కూడా తేలిపోయింది. మావోయిస్టులు బాగా బలపడ్డ సందర్భాల్లో ప్రభుత్వాలు ఇంత శక్తిమంతంగా లేవు. అలాగే ప్రజలు కూడా బలంగా మావోయిస్టుల వెంట నడిచారు. మేధావులు, పత్రికలు కూడా అండగా నిలిచాయి.

ఏ విప్లవమైనా ప్రారంభించే ముందు పరిస్థితులను సంపూర్ణంగా అధ్యయనం చేసి అంచనా వేయాలని కూడా మార్క్స్, ఎంగెల్స్ చెప్పారు. అలాంటి అంచనాల్లోనూ మావోయిస్టు పార్టీ విఫలమైందన్న భావన కలుగుతోంది. ప్రపంచంలో సోషలిస్టు శిబిరాలు కూలిపోయాక, పెట్టుబడిదారీ వ్యవస్థ, స్వేచ్ఛా వాణిజ్యం వర్ధిల్లుతున్నవి. ఈ దశలో భారతదేశంలో విప్లవం విజయవంతం కావడంపై అనుమానాలు సహజం. విప్లవం పతాక స్థాయికి చేరడానికి భారత్ చాలా దూరంలో ఉన్నది. విప్లవకారులు అత్యుత్సాహంతో కేవలం సాయుధ పోరాటాన్ని మాత్రమే ఆశ్రయించారన్న విమర్శలున్నవి. ప్రజలకు దూరంగా చేసే పోరాటం ఎప్పటికీ నిలబడదు. ప్రజాస్వామ్యంలో ప్రజలను దూరం పెట్టిన రాజకీయ పార్టీలే మట్టి కరుస్తున్నాయి.

# రైతులందరికి రైతు భరోసా అందిస్తాం : మంత్రి తుమ్మల



**హైదరాబాద్ :** సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఅన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన రైతు భరోసా పథకం నిధులు.. జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేశామన్నారు.
విడుదల చేసిన నిధులు సోమవారం రైతుల అకౌంట్లలో జమ చేయబడ్డాయన్నారు. మొత్తంగా 32 జిల్లాలలోని రైతుల వారి వారి ఖాతాలలో రూ.569 కోట్లు జమ చేశామన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసాని అందజేస్తామని మంత్రి హామీనిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు ఫర్నీచర్ ధ్వంసం



**నాగర్‌కర్నూల్ :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాకపోవడంతో అన్నదాతులు కన్నెర్ర జేశారు. కండ్లముందే తమ శ్రమను దళారులు దోచుకుంటుంటే చూసి సహించలేకపోయిన రైతులు వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. వివరాల్లోకి వెళ్తే.. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో వ్యాపారస్తులు, అధికారులు కలిసి వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా మోసం చేస్తున్నారని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారుమార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించి మార్కెట్ చైర్ పర్సన్ భర్త, మార్కెట్ సెక్రటరీపై దాడికి పాల్పడ్డారు. కార్యాలయం అద్దాలు, కుర్చీలు ధ్వంసం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైతులు, మార్కెట్ వ్యాపారస్తులతో చర్చిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## బకాయిలు చెల్లించకపోవడంతో.. ఆయుష్మాన్ భారత్ సేవలు నిలిపేస్తామన్న హాస్పిటల్స్




**చండీగఢ్:** ఆయుష్మాన్ భారత బకాయిలు పేరుకుపోయాయి. ప్రభుత్వం వాటిని చెల్లించలేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య పథకమైన ఆయుష్మాన్ భారత్ సేవలను నిలిపివేస్తామని వందలాది ఆసుపత్రులు హెచ్చరించాయి. బీజేపీ పాలిత హర్యానాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలోని సుమారు 600 ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఆయుష్మాన్ భారత్ స్కీమ్ కింద రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే దీనికి సంబంధించి కోట్లలో బకాయిలు పేరుకుపోయాయి. సీఎం నయాబ్ సింగ్ సైని నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్‌ను క్లియర్ చేయలేదు.కాగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హర్యానా విభాగం దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. జనవరి 8న సీఎం నయాబ్ సింగ్ సైనిని కలిసినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆయుష్మాన్ భారత్ పథకం కింద రోగులకు చికిత్స చేయడం నిలిపివేస్తాయని ఐఎంఏ హెచ్చరించింది. జనవరి 25న ఆయుష్మాన్ భారత్ హర్యానా హెల్త్ ప్రొటెక్షన్ అథారిటీకి ఈ మేరకు ఘాటుగా లేఖ రాసింది.
మరోవైపు హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైని దీనిపై స్పందించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం బకాయిల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఐఎంఏకు చెందిన డాక్టర్లతో తాను సమావేశమైనట్లు చెప్పారు. జనవరి 26న రూ.766 కోట్లను క్లియర్ చేసినట్లు వివరించారు. ఇంకా రూ.200 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. మరో రెండు రోజుల్లో వీటిని కూడా చెల్లిస్తామని మీడియాతో అన్నారు.

## మూడేండ్లకే సెబీ చైర్‌పర్సన్ పదవీ కాలం ముగుస్తుందా..?! కొత్త సెబీ చీఫ్ కోసం దరఖాస్తులు ఆహ్వానించిన కేంద్రం..!




**ఢిల్లీ :**దేశీయ స్టాక్ మార్కెట్‌ల నియంత్రణ సంస్థ 'సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ నియామకానికి కేంద్ర ప్రభుత్వం సోమవారం చర్యలు చేపట్టింది. ప్రస్తుత సెబీ చైర్‌పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనున్నది. ఆమె పదవీ కాలానికి నెల రోజుల ముందే కేంద్రం కొత్త సెబీ చైర్‌పర్సన్ నియామకానికి అప్లికేషన్లను ఆహ్వానించడం గమనార్హం. మాధాబీ పురి బుచ్ పరస్పర ప్రయోజనాల వివాదంలో చిక్కుకున్నారు.సెబీ చైర్‌పర్సన్ పదవి కోసం ఆసక్తి గల వారు వచ్చేనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఆర్థికశాఖ జారీ చేసిన వాణిజ్య ప్రకటనలో తెలిపింది. 50 ఏండ్ల పై బడిన వారు 25 ఏండ్ల వృత్తి నైపుణ్యం గల వారు ఈ పోస్టుకు అర్హులని పేర్కొంది. స్టాక్ మార్కెట్లలో తలెత్తే సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం కలిగి ఉండాలని వెల్లడించింది. న్యాయ, ఫైనాన్స్, ఆర్థిక, అకౌంటెన్సీలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొంది. సెబీ చైర్‌పర్సన్ పదవికి ఇబ్బంది కలిగించేలా ఆర్థిక, ఇతర ప్రయోజనాలు పొందుతూ ఉండ కూడదని కేంద్రం తెలిపింది.ఈ పదవికి ఎంపికైన వారు ఐదేండ్లు లేదా వారికి 65 ఏండ్ల వయస్సు వచ్చే వరకూ కొనసాగుతారని వివరించింది. అయితే, 2022లో సెబీ చైర్‌పర్సన్‌గా నియమితులైన మాధాబీ బుచ్ పురి పదవీ కాలం మూడేండ్లకే ముగిసిపోతున్నది. అదానీ గ్రూప్‌తో ఆమెకు సంబంధం ఉందని యూఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్ బర్గ్ రీసెర్చ్ గతేడాది ఆరోపణలు గుప్పించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెబీ చైర్‌పర్సన్‌గా రాజీనామా చేయాలని మాధాబీ బుచ్ పురిని కాంగ్రెస్ పార్టీ పదేపదే డిమాండ్ చేసింది. ఉద్యోగులు పట్టారు.

## రోడ్డు ప్రమాదంలో 13 మంది కూలీలకు తీవ్ర గాయాలు, మరో ముగ్గురి పరిస్థితి విషమం




**హనుమకొండ :** హనుమకొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు, ట్రాలీ ఆటో ఢీకొన్న సంఘటనలో 13 మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన హనుమకొండ జిల్లా కమలాపురం మండలం అంబాల వద్ద చోటు చేసుకుంది. క్షతగాత్రులను స్థానికులు అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అటవీ ప్రాంతంలో 'మ్యాన్ ఈటర్' మృతి చంపింది ఎవరు?

**కేరళ :**కరళలోని వయనాడ్ లో మనంతవాడి సమీపంలోని కాఫీ తోటలో పనిచేస్తున్న రాధ (45) అనే మహిళపై పెద్దపులి దాడి చేసిన సంగతి తెలిసింద కేరళలోని వయనాడ్ లో మనంతవాడి సమీపంలోని కాఫీ తోటలో పనిచేస్తున్న రాధ (45) అనే మహిళపై పెద్దపులి దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. ఆ మృతదేహంలో కొంత భాగాన్ని తినేసింది. ఇదే సమయంలో ఓ అటవీశాఖ అధికారిపైనా దాడి చేసింది. ఇలా వరుస దాడులకు పాల్పడుతుండటంతో తీవ్ర భయాందోళనలు వ్యక్తమయ్యాయి.దీంతో.. ప్రభుత్వం ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. మహిళపై దాడి చేసిన చంపేసిన పులిని "మ్యాన్ ఈటర్"గా ప్రకటించింది. అది ఎక్కడ కనిపిస్తే అక్కడ చంపేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే.. అనూహ్యంగా ఆ పెద్దపులి కళేబారాన్ని అటవీ ప్రాంతంలో గుర్తించారు అటవీశాఖ అధికారులు.అవును... వయనాడ్ జిల్లాలో ఇటీవల రాధ అనే మహిళపై దాడి చేసి చంపేసిన పులిని అక్కడి ప్రభుత్వం "మ్యాన్ ఈటర్"గా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆ పులి మృతి చెందినట్లు అటవీశాఖ ప్రకటించింది. ఇందులో భాగంగా... సోమవారం తెల్లవారుజామున పులి కళేబరాన్ని అటవీ ప్రాంతంలో గుర్తించినట్లు తెలిపింది.
ఈ సమయంలో... ఆ పులి శరీరంపై గాయాలు ఉన్నాయని.. వాటి ఆధారంగా మరో క్రూర మృగం దాడిలోనే అది మరణించి ఉంటుందని అనుమానిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. వాస్తానికి ఆ పులిని చంపాలని ప్రభుత్వం ఆదేశించడంతో.. ఆదివారమే దాన్ని పట్టుకునేందుకు గాలింపు ముమ్మరం చేశామని తెలిపారు.ఈ క్రమంలోనే అదివారం మధ్యాహ్నం



ప్రాంతంలో పులి ఉనికిని గుర్తించామని.. అయితే సోమవారం తెల్లవారుజామున దాని కళేబారం గాయాలతో లభ్యమయ్యిందని అన్నారు. దీంతో మ్యాన్ ఈటర్ గా ప్రభుత్వం ప్రకటించిన పెద్దపులి కథ సమాప్తమైందని అంటున్నారు.

# విజయసాయిరెడ్డి రాజీనామాపై స్పందించిన నారా లోకేష్!



**అమరావతి :**వైసీపీ అధినేత జగన్ తన సొంత మీడియాను అడ్డు పెట్టుకుని తనపై వికృత ప్రచారం చేశారని.. తనపై అభూత కల్పనలతో ఆధార రహితమైన కథనాలను వండి వారా ్చరని టీడీపీ నేత, మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యాని ంచారు.వైసీపీ అధినేత జగన్ తన సొంత మీడియాను అడ్డు పెట్టుకుని తనపై వికృత ప్రచారం చేశారని.. తనపై అభూత కల్పనలతో ఆధార రహితమైన కథనాలను వండి వార్చారని టీడీపీ నేత, మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. తన పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా జగన్ మీడియా చేసిన యాగీపై తన న్యా య పోరాటం ఆగబోదన్నారు. జగన్ మీడియాపై ఎంత వరకైనా పోరాడతానని లోకేష్ స్పష్టం చేశారు. తా జాగా జగన్ మీడియాపై గతంలో వేసిన పరువు నష్టం కేసు విచారణ నిమిత్తం ఆయన విశాఖ కోర్టుకు వచ్చా రు.అయితే.. ఈ కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మీడియా తనపై చేసిన దుష్ప్రచారానికి తగిన మూల్యం చెల్లించాల్సిందేనని చెప్పారు. తాజాగా జరిగిన విచారణకు జగన్ మీడియా తరఫు న్యాయవాది రాకపోవడంతో వాయిదా పడిందన్నారు. ఇప్పటికే అనేక సార్లు తాను విచారణకు వచ్చానని.. ఎన్నిసార్లు వాయిదా పడినా వస్తానని కేసును మాత్రం వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరన్నారు.ఇక, విజయసాయిరెడ్డి రాజీనామాపై స్పందించిన నారా లోకేష్.. జగన్‌పై నమ్మకం లేకపోవడంతోనే నాయకులు ఒక్కొక్కరుగా పార్టీ వదిలేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్‌పై ఆయన తల్లి, చెల్లెళ్లకే నమ్మకం లేదని.. ఇతర నాయకులకు ఎందుకు ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి జగన్ ఒక్కరే మిగిలే అవకాశం ఉంటుందన్నారు. దావోస్ సదస్సుకు సంబంధించి ఓ వర్గం తమపై లేనిపోని నిందలు వేస్తోందని నారా లోకేష్ అన్నారు. జగన్ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు ఎందుకు రాలేదో చెప్పాలని నిలదీశారు.జగన్ హయాంలో పారిశ్రామిక వేత్తలను వేధించిన కారణంగానే రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు వెనుకాడుతున్నారని నారా లోకేష్ అన్నారు. తిరుపతిలో ఉన్న అమరరాజా కంపెనీని వేధించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మహారాష్ట్రలో సుస్థిర ప్రభుత్వం ఉందని.. అం దుకే అక్కడ భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు, అన్యాయాలపై విచారణ కొనసాగిస్తామని లోకేష్ చెప్పారు. అయితే.. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదని, పని పడతామన్నారు.


# అంతరిక్షం నుంచి కుంభమేళా ఉంటుంది ఇలా!

**ఉత్తరప్రదేశ్ :**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా వైభవోపేతంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే.ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా వైభవోపేతంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలివస్తున్నారు. ఇప్పటికే కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించినట్లు చెబుతున్నారు. ఈ కార్యక్రమం జనవరి 13 నుంచి 45 రోజులపాటు జరగనుంది.ఇక ఈ కార్యక్రమానికి విచ్చేస్తోన్న భక్తులకు యూపీ ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు, భద్రతా చర్యలు కల్పించింది! ఈ మహా కుంభమేళా పూర్తయ్యేలోపు కనీసం 40 కోట్ల మంది హాజరవుతారని అంటున్నారు. ఆ సంగతి అలా ఉంటే... తాజాగా ఈ మాహా కుంభమేళాను అంతరిక్షం నుంచి చూసిన



వ్యోమగామి డొనాల్డ్ పెటిట్ ఆ ఫోటోలు 'ఎక్స్' లో పంచుకున్నారు.అవును... ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాను అంతరిక్షం నుంచి చూస్తే ఎలా ఉంటుందో చూపించారు నాసా వ్యోమగామి డోనాల్డ్ పెటిల్. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ఆయన.. అక్కడి నుంచి కనిపిస్తున్న కుంభమేళా దృశ్యాలను ఫోటో తీశారు. అనంతరం వాటిని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.దీనికి సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేస్తూ.. గంగానది వద్ద జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద మానవ సమ్మేళనం మహా కుంభమేళా – 2025 రాత్రి సమయంలో అంతరిక్ష కేంద్రం నుంచి వెలుగులీనుతోంది అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పిక్స్ వైరల్ గా మారాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు "హర హర మహదేవ్" అని స్పందిస్తున్నారు.మరోపక్క... భారతదేశంలో జరుగుతున్న ఈ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడానికి అమెరికా, రష్యా, జపాన్, ఉక్రెయిన్, కెనడా, నెదర్లాండ్, కామెరూన్, స్విట్జ ర్లాండ్, పోలాండ్, బొలీవియా, స్వీడన్ మొదలైన 73 దేశాల దౌ త్య వేత్తలు తొలిసారి ఇక్కడకి రానున్నారు.

## ఆడుకుంటూ మూడో అంతస్తు నుంచి పడిన చిన్నారి.. ఒక వ్యక్తి ఎలా కాపాడాడంటే?



**ముంబై:** ఒక చిన్నారి బాల్కానీలో ఆడుకుంటున్నాడు. ప్రమాదవశాత్తు బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందపడ్డాడు. గమనించిన ఒక వ్యక్తి పరుగున వెళ్లి కాపాడాడు. ఆ బాలుడ్ని క్యాచ్ పట్టుకునేందుకు ప్రయత్నించాడు. అయితే అతడు చేతుల్లో పడిన ఆ చిన్నారి పట్టుతప్పి ఆ వ్యక్తి కాళ్లపై పడ్డాడు. దీంతో ఆ చిన్నారికి ఏమీ కాలేదు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం డోంబివ్లిలోని ఎత్తైన బిల్డింగ్ మూడో అంతస్తులోని బాల్కానీలో రెండున్నర ఏళ్ల బాలుడు ఆడుకుంటున్నాడు. అయితే బాల్కానీ, గ్రిల్ మధ్య ఉన్న గ్యాప్ నుంచి ఆ చిన్నారి కిందపడిపోయాడు.కాగా, అటుగా వెళ్తున్న భవేష్ మాత్రే అనే వ్యక్తి దీనిని గమనించాడు. వెంటనే స్పందించి పరుగున అక్కడికి వెళ్లాడు. చాలా ఎత్తు నుంచి కిందపడుతున్న బాలుడ్ని తన చేతుల్లో పట్టుకునేందుకు ప్రయత్నించాడు. అయితే అతడి చేతుల్లోంచి జారిన ఆ బాలుడు ఆ వ్యక్తి కాళ్లపై పడ్డాడు. అతడు వెంటనే ఆ చిన్నారిని ఎత్తుకున్నాడు. దీంతో ఆ బాలుడికి ప్రమాదం తప్పింది. అయితే భవేష్ చేతులు, కాళ్లకు నొప్పి కలిగింది.మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో మూడో అంతస్తు నుంచి కిందపడినప్పటికీ ఆ చిన్నారి సురక్షితంగా ఉండటంపై నెటిజన్లు ఆశ్చర్యపోయారు. అలాగే ఆ పసి బాలుడ్ని కాపాడిన వ్యక్తిని ప్రశంసించారు.

## ఆ మంచు శిల్పాలు అదుర్స్.. పోటీలో భారత్‌కు కాంస్యం..



**హైదరాబాద్ :** శిల్పం అంటేనే అందం అందుకే అందమైన మగువను కవులు శిల్పాలతో పోలుస్తారు. శిల్పులు తమ సమయాన్ని శ్రమను దారపోసి అందమైన శిల్పాలకు రూపం ఇస్తుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో పేరెన్నికగన్న రాతి శిల్పాలులోహ శిల్పాలు ఉన్నాయి. అయితే రాతి, లోహ శిల్పాల గురించి దాదాపు అందరికీ తెలుసు. కానీ మంచు శిల్పాల గురించి బహుశా చాలా మందికి తెలియదు.
కానీ తెల్లటి మంచుతో చేసిన శిల్పాలను చూసేందుకు మనకు రెండు కళ్లు చాలవు.అమెరికా లోని కొలరాడో రాష్ట్రంలో ప్రతి ఏటా జనవరి నెల ఆఖరులో అంతర్జాతీయ స్నో స్కల్ప్చర్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది కూడా ఈ ఛాంపియన్‌షిప్ జరిగింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు కాంస్య పతకం దక్కింది. ఈ పోటీల్లో టీమ్ కెప్టెన్ జహూర్ అహ్మద్ చెవిటి, మూగవాడు అయిన స్నో కళాకారుడు భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు.ఈ పోటీల్లో తాము కాంస్యం గెలుచుకోవడం ఆనందంగా, గర్వంగా ఉందని ఇండియా టీమ్ కెప్టెన్ జహూర్ అహ్మద్ చెప్పారు. ఈ ఏడాది తాము రెండు ప్రధాని పోటీల్లో పాల్గొన్నామని అందులో ఒకటి మిన్నెసోటాలో, రెండోది కొలరాడోలో అని తెలిపారు. భారత్‌లోని గుల్మార్గ్, సోనామార్గ్, పహల్గామ్‌లలో ఇలాంటి పోటీలు నిర్వహిస్తే బాగుంటుందని, స్థానికుల్లో ప్రతిభ బయటికి వస్తుందని అభిప్రాయపడ్డారు. పోటీల్లో మా టీమ్ కాంస్యం సాధించడం గర్వంగా ఉందని అన్నారు.ఈ అంతర్జాతీయ స్నో స్కల్ప్చర్ ఛాంపియన్‌షిప్‌లో వివిధ దేశాల కళాకారులు రూపొందించిన అద్భుతమైన మంచు కళాఖండాలను చూడవచ్చు..

# 'మహా కుంభ్ మోనాలిసా' ఇళ్లు ఇదే



**ఉత్తరప్రదేశ్ :**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో మహా కుంభ మేళా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇక్కడ పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో మహా కుంభ మేళా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇక్కడ పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటికే కోట్లాదిమంది పుణ్యస్నానాలు చేశారు. ఇక ఇక్కడ సాధువులు, సన్యాసులు, అఘోరీలు ప్రత్యక ఆకర్షణగా నిలుస్తున్నారని అంటున్నారు.

వారికి సంబంధించిన విషయాలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నారు. ఈ సమయంలో ఇదే కుంభమేళాలో ఓ అమ్మాయి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఇండోర్ కు చెందిన మోనాలిసా భోంస్లే దండలు విక్రయిస్తూ ఓ ఇంటర్వ్యూ ఇచ్చింది. ఆ వీడియో నెట్టింట దర్శనమివ్వడం.. వైరల్ అయ్యింది. ప్రధానంగా ఆమె డస్కీ స్కిన్ టోన్ తో పాటు పెద్ద పెద్ద కళు ,, మనోహరమైన ముఖం, అమాయకత్వంతో కూడిన చిరునవ్వు నెటిజన్లను బాగా అట్రాక్ట్ చేసిందని చెబుతున్నారు. ఆమె నిజంగా నేచురల్ బ్యూటీ అంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. ఆమెను "మహా కుంభ్ మోనాలిసా" అంటూ అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆమె తన ఇంటిని చూపించింది. అవును... కుంభమేళా మోనాలిసాగా పాపులర్ అయిన అమ్మాయి తాజాగా 'ఎక్స్' వేదికగా ఓ వీడియో విడుదల చేసింది. ఇందులో భాగంగా.. తన ఇంటిని చూపించింది.. తానుంటున్న గ్రామంలో సుమారు 100 మంది వరకూ ఉంటారని తెలిపింది. ఈ సమయంలో... తన ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ ఎవరో హ్యాక్ చేశారని వాపో యింది. ఇదే సమయంలో తనకు సోషల్ మీడియాలో ఇంత గుర్తింపు రావడానికి కారణమైన వారందరికీ ధన్యవాదాలు తెలిపింది. దీంతో.. మోనాలిసా పేరు మరోసారి ట్రెండింగ్ లోకి వచ్చి ంది. ఈ సమయంలో ఆమె ఇన్ స్టా అకౌంట్ హ్యాక్ అవ్వడంపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ఒకటో తేదీ నుంచి భూమి రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు

## : మంత్రి అనగాని

**అమరావతి:** ఏపీలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారుఏపీలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అదేవిధంగా భూముల హేతుబద్ధీకరణకు నిర్ణయించినట్లు వెల్లడించారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో భూముల రేట్లు పెరగవని, విజయవాడ, విశాఖ, భోగాపురం వంటి ప్రాంతాల్లో భూముల విలువ పెరుగుతుందని వివరించారు.

అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో రెవెన్యూ శాఖపై కీలక అప్డేట్లను వెల్లడించారు మంత్రి అనగాని



సత్యప్రసాద్. గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న అరాచకాలతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించామని వివరించారు. పేదలకు చెందిన భూములను మార్చే అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కాగా, ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ల విలువలు పెరగున్నాయని, కానీ, రాజధాని పరిధిలోని గ్రామాలను మినహాయింపు ఇచ్చామని తెలిపారు. కాగా, విశాఖలోని సింహాచలం పంచ గ్రామాల భూముల సమస్యపై కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇక భూముల విలువ ఎక్కడెక్కడ తగ్గించాలనే విషయాలపై జనవరి 15వ తేదీకల్లా నివేదిక సమర్పించాలని గతంలోనే ప్రభుత్వం ఆదేశించింది. భూముల విలువ ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, అభివృద్ధి చెందిన ఏరియాల్లోని భూముల ధరలను సవరించినట్లు చెప్పారు. గుంటూరు, మార్కాపురం తదితర ప్రాంతాల్లో బుక్ వాల్యూ తక్కువే ఉందని మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల తగ్గిస్తే, మరికొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయన్నారు. నాలా పన్ను కూడా రేషనలైజ్ చేస్తున్నామని మంత్రి వివరించారు. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు ఉంటుందని చెప్పారు.

# కదులుతున్న మంచుకొండ సైజు రెండు లండన్స్ అంత డ్యామేజ్?



**బ్రెజిల్ :**ప్రపంచంలోనే అతిపెద్ద మంచుకొండ సుమారు 30 ఏళ్లుగా కదులుతూ.. ఇప్పుడు సరికొత్త టెన్షన్ పెడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద మంచుకొండ సుమారు 30 ఏళ్లుగా కదులుతూ.. ఇప్పుడు సరికొత్త టెన్షన్ పెడుతోంది. ఒకప్పుడు సముద్రం అడుగున, తర్వాత సముద్రం పైభాగానికి వచ్చి కదులుతున్న ఈ మంచుకొండ.. బ్రెజిల్ కు సమీపంలో ఉందనే విషయం ఇప్పుడు వైరల్ గా మారింది. ఇది భూభాగాన్ని తాకితే పరిస్థితి ఏమిటనేది ఆందోళనగా ఉంది. అవును... జార్జియా ఐలాండ్ ను ప్రపంచంలోనే అతిపెద్ద మంచుకొండ ఢీకొట్టనుంది. ఇది ముంబై లాంటి ఆరు నగరాలతో, రెండు లండన్ నగరాల కంటే ఎక్కువ సైజు ఉందని చెబుతున్నారు. ఈ స్థాయిలో ఉన్న మంచుకొండ ఇంతకాలం సముద్రాన్నే అంటిపెట్టుకుని ఉండగా.. ఇప్పుడు భూభాగం వైపు తన దిశను మార్చుకుందని చెబుతున్నారు. తాజాగా ఈ విషయాలపై స్పందించిన బ్రిటీష్ భౌతిక సముద్ర శాస్త్రవేత్త (ఫిజికల్ ఓషియనోగ్రాఫర్) ఏ23ఏ అని పిలవబడే ఈ మంచుకొండ దక్షిణ అట్లాంటిక్ మహాసముద్రంలోని బ్రిటీష్ ఓవర్సీస్ టెరిటరీ అయిన దక్షిణ జార్జియా వైపు ప్రవాహంతో కదులుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యూఎస్ నేషనల్ ఐస్ సెంటర్ చెప్పిన కొలతలను వివరించారు. ఇందులో భాగంగా... గత ఏడాది ఆగస్టులో కొలిచినప్పుడు ఈ మంచుకొండ సైజు 3,672 చదరపు కిలోమీటర్లు (1,418 చదరపు మైళ్లు) విస్తీర్ణంలో ఉందని.. రోడ్ ఐలాండ్ కంటే కొంచెం చిన్నగా, లండన్ కంటే రెండింతలు ఎక్కువగా ఉందని తెలిపారు. ఇదే సమయంలో దీని బరువు కొన్ని ట్రిలియన్ టన్నులు ఉండొచ్చని చెబుతున్నారు. ఈ సమయంలో.. ప్రపంచంలోనే అతిపెద్దదైన ఈ మంచుకొండ జార్జియా ద్వీపాన్ని ఢీకొడితే జరగబోయే ప్రమాదం అత్యంత తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది మరో రెండు నుంచి నాలుగు వారాల్లో జార్జియాకు సమీపంగా రావొచ్చని అంటుననరు. దిశ మార్చుకునే అవకాశాన్ని కొట్టివేయలేమని చెబుతున్నారు. మరోపక్క ఇది దక్షిణ జార్జియాకు సమీపంలో ఉంటే.. అది ద్వీపంలో తమ పిల్లలను పెంచే సీల్స్, పెంగ్విన్ ల ఆహార విధానాలకు అంతరాయం కలిగించవచ్చని చెబుతున్నారు. ఇప్పటికే ఇవి బర్డ్ ఫ్లూ వ్యాప్తి కారణం సవాళ్లను ఎదుర్కొంటున్నాయని.. ఏ23ఏ రాక ఈ పరిస్థితిని మరింత దిగజార్చొచ్చని అంచనా వేస్తున్నారు.

# రఘురామ ఆవేదనకు కారణమేంటి? ఆ ప్రశ్నలకు సమాధానం ఉందా?

**గుంటూరు :**తనను పోలీసు కస్టడీలో వేధించిన వారిపై చర్యలకు ప్రభుత్వం వెనకడుగు వేస్తుండటం ఆయనకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నట్లు కనిపిస్తోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు వాయిస్ పెంచుతున్నారు. తనను పోలీసు కస్టడీలో వేధించిన వారిపై చర్యలకు ప్రభుత్వం వెనకడుగు వేస్తుండటం ఆయనకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నట్లు కనిపిస్తోంది. సమయం వచ్చినప్పుడు ఈ విషయంలో తాడోపేడో తేల్చుకుంటాననే రీతిలో ఆయన హెచ్చరికలు జారీ చేస్తుండటం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. 'నా కస్టోడియల్ టార్చర్ కేసులో నిందుతులైన సీనియర్ ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమారులను ఇంతవరకు ఎందుకు విచారణకు పిలవడం లేదు. ఎఫ్ఐఆర్ లో నిందితులుగా చేర్చినప్పుడు వారిని విధుల నుంచి సస్పెండ్ చేయాలి కదా? ఆ పని ఎందుకు చేయడం లేదు. వారి విషయంలో భయపడుతున్నారా? ఈ విషయంలో ప్రశ్నించదలచుకున్న వారిని తప్పనిసరిగా ప్రశ్నిస్తా' అంటూ తేల్చిచెప్పారు రఘురామ. దీంతో కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రభుత్వ తీరుపై ఆయనలో అసహనం పెరిగిపోతున్నట్లు ప్రచారం జరగుతోంది. వైసీపీ ఎంపీగా ఉండగా రఘురామపై



దేశద్రోహం కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టుకు ముందే అప్పటి గుంటూరు కలెక్టర్ వీఐపీ వస్తున్నారు. అప్రమత్తంగా ఉండండి అంటూ జీజీహెచ్ సూపరింటెండెంట్ కు లేఖ రాసినట్లు రఘురామ ఆరోపిస్తున్నారు. ఈ లేఖే తనపై కేసు నమోదుకు కుట్ర జరిగిందన్నదానికి బలమైన ఆధారంగా చెబుతున్నారు. దీంతో అప్పటి కలెక్టర్ వివేక్ యాదవ్ ను ప్రశ్నించాలని రఘురామరాజు డిమాండ్ చేస్తున్నారు. నా అరెస్టు కన్నా ముందే గుండె జబ్బులు చూసే వైద్యులను సిద్ధం చేసి ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతికి కలెక్టర్ ఎలా రాఖ రాశారని రఘురామ నిలదీస్తున్నారు. ఎవరి రిఫరెన్స్ మేరకు ఆయన అలా లేఖ రాయాల్సివచ్చిందో తెలుసుకోవాలని విచారణాధికారులను కోరారు.


ఒక కేసులో నిందితుడికి ఆరోగ్యం బాగోలేకపోతే వైద్యులను అందుబాటులో ఉంచాలని కేసు దర్యాప్తు అధికారి అడగాలి. అది సబబు, కానీ కలెక్టర్ కోరడం చూస్తేనే కుట్ర కోణం ఉందని అనుమానాలు వ్యక్తం చేశారు. తనను విజయవాడ పరిసరాల్లో ఏదో చేసి కొన ఊపిరితో ఆస్పత్రికి తీసుకువెళ్లాలని ప్లాన్ చేసినట్లుగా రఘురామ ఆరోపిస్తున్నారు. ఇక ఈ కేసులో రఘురామ గుండెలపై కూర్చొని దాడి చేసిన నిందితుల గుర్తింపు ప్రక్రియ ఆదివారం గుంటూరు జిల్లా జైలులో చేపట్టారు. తనపై దాడి చేసిన నిందితుడిని తాను గుర్తించానని, ఆ సమయంలో నిందితుడు తులసిబాబు ముఖానికి కట్టుకున్న కర్చీఫ్ జారిపోవడతో తాను సులువుగా గుర్తించగలిగానని రఘురామ చెబుతున్నారు. మరోవైపు కేసులో ప్రధాన నిందితులైన ఐపీఎస్ అధికారులు సునీల్ కుమార్, పీఎస్ఆర్ ఆంజనేయులుపై విచారణ చేపట్టాలని విచారణ కమిటీ అధికారులు ఆర్పీ సిసోడియా, హరీశ్ కుమార్ గుప్తాలను రఘురామ కోరుతున్నారు.

## చంద్రబాబు ఏ పదవి ఇచ్చినా బాధ్యతతో ఉంటా.. డిప్యూటీ సీఎం పదవిపై నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు



**విశాఖపట్నం:** డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని టీడీపీ కార్యకర్తల నుంచి వస్తున్న డిమాండ్‌పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తనకు పదవులు ముఖ్యం కాదని.. కార్యకర్తగానే పనిచేస్తానని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు తనకు ఏ పదవి ఇచ్చినా కూడా బాధ్యతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. ఓ వార్తాపత్రికపై వేసిన పరువు నష్టం కేసులో నారా లోకేశ్ సోమవారం నాడు విశాఖ కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు విచారణ ఫిబ్రవరి 28వ తేదీకి వాయిదా పడింది. దీంతో కోర్టు నుంచి బయటకొచ్చిన అనంతరం నారా లోకేశ్ మీడియాతో మాట్లాడారు. తెలుగు దేశం పార్టీలో ఒక వ్యక్తి ఒక పదవిలో మూడు సార్లకు మించి ఉండకూడదని నారా లోకేశ్ అన్నారు. పార్టీలో అందరికీ అన్ని అవకాశాలు రావాలన్నదే తన అభిప్రాయమని తెలిపారు. మూడు సార్లు ప్రధాన కార్యదర్శిగా ఉన్నానని.. ఈసారి ఆ పదవిలో ఉండకూడదని అనుకుంటున్నానని వెల్లడించారు. దీనిపై పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చిస్తానని చెప్పారు. తల్లి, చెల్లినే నమ్మని జగన్.. ఎవరినీ నమ్మరని నారా లోకేశ్ అన్నారు. డబ్బు కోసం ఆయన పార్టీనే అమ్మేసే రకమని తెలిపారు. అందుకే జగన్‌పై నాయకులకు నమ్మకం లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆ పార్టీ నాయకులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీని, కార్యకర్తలను విజయసాయి రెడ్డి ఇబ్బంది పెట్టారని ఆయన గుర్తుచేశారు. అలాంటి వ్యక్తి టీడీపీలోకి వస్తానంటే ఎందుకు తీసుకుంటామని ప్రశ్నించారు. విశాఖలో విజయసాయి రెడ్డి చేసిన అక్రమాలపై విచారణ జరుగుతోందని నారా లోకేశ్ తెలిపారు. రెడ్‌బుక్ గురించి తాను చెప్పిన విషయం చాలా స్పష్టంగా ఉందని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అవినీతి కేసులపై వెంటనే విచారణ జరపడం కుదరదని.. ఒక్కొక్కటిగా అన్నీ చేస్తామని.. వేచి చూడాలని అన్నారు. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ



**ఢిల్లీ :**భారత మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొబైల్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఆయన ఓటు వేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఇంటి నుంచి ఓటు వేయాలనుకున్న అర్హులైన వృద్ధులు, వికలాంగులు దరఖాస్తు చేసుకుంటే ఎన్నికల సిబ్బందే సదరు ఓటరు ఇంటికి వెళ్లి ఓటు వేయించుకుంటారు. పోలింగ్‌కు ముందే ఈ ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ పూర్తిచేస్తారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ జిల్లాలోని ఎన్నికల కార్యాలయం కూడా జిల్లాలో ఇంటి నుంచి ఓటు వేసే సౌకర్యం కల్పించింది. ఈ సౌకర్యాన్ని మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఉపయోగించుకున్నారు. మొబైల్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆయన సోమవారం ఉదయం ఓటు వేశారు. అన్సారీ ఓటు హక్కు వినియోగించుకున్న ఫొటోలను న్యూఢిల్లీ జిల్లా ఎన్నికల కార్యాలయం విడుదల చేసింది. కింద జతచేసిన లింకులో ఆ ఫొటోలను మీరు కూడా చూడవచ్చు..కాగా, వచ్చే నెల (ఫిబ్రవరి) 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీ మధ్య త్రిముఖ పోరు నెలకొంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ హవా కొనసాగింది. ఆ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. బీజేపీకి 2015లో మూడు, 2020లో 8 ఎమ్మెల్యే స్థానాలు దక్కాయి.

## గుంతలోకి దూసుకెళ్లి బోల్తాపడిన ఆర్మీ వాహనం.. నలుగురు జవాన్లకు గాయాలు



**శ్రీనగర్:** జవాన్లతో వెళ్తున్న ఆర్మీ వాహనం అదుపుతప్పింది. రోడ్డు నుంచి జారి గుంతలోకి దూసుకెళ్లింది. ఆ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు సైనికులు గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం సుంజియాన్ ప్రాంతంలోని గంతర్ మోర్ వద్ద ఆర్మీ వాహనం అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడి బోల్తాకొట్టింది. స్థానిక ప్రజల సహాయంతో సహాయక చర్యలు చేపట్టినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. గాయపడిన నలుగురు సైనికులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. కాగా, గత రెండు నెలలుగా జమ్ముకశ్మీర్‌లో ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. గత ఏడాది డిసెంబర్ 24న ఒక ఆర్మీ వాహనం అదుపుతప్పింది. లోతైన లోయలో అది పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు సైనికులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురైన మరికొన్ని సంఘటనలు కూడా ఇటీవల జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదాలపై ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు.

# స్టాక్ మార్కెట్లు డౌన్..!

## 824 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



**బాంబే :**భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావంతో పాటు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతున్న నేపథ్యంలో మార్కెట్లు కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 75,700.43 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇక చివరి వరకు మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 75,925.72 గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 75,267.59 పాయింట్లకు పడిపోయింది. చివరకు 824.29 పాయింట్ల నష్టంతో 75,366.17 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ నిఫ్టీ 263.05 పాయింట్లు పతనమై.. 22,829.15 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 541 షేర్లు మాత్రమే లాభపడ్డాయి.

మరో 3,399 షేర్లు పతనం కాగా.. 115 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, విప్రో, హిందాల్కో ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా నష్టపోయాయి. లాభపడిన వాటిలో ఐసీఐసీఐ బ్యాంక్, బ్రిటానియా ఇండస్ట్రీస్, ఎం అండ్ ఎం, హెచ్‌యూఎల్, ఎస్‌బీఐ ఉన్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.7 శాతం పడిపోయింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3.5 శాతం పతనమైంది. మీడియా ఇండెక్స్ 4.7 శాతం, ఐటీ ఇండెక్స్ 3.4 శాతం, ఆయిల్, గ్యాస్, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఫార్మా, ఎనర్జీ 2 శాతం చొప్పున తగ్గడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ట్రేడయ్యాయి. మార్కెట్ల పతనంతో సోమవారం నాటికి బీఎస్ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9.43 లక్షల కోట్లు తగ్గి.. రూ.410.08 లక్షల కోట్లకు చేరుకుంది.

## సమాజమే మారాలి.. ఏం చేయలేం..! గృహహింస చట్టాన్ని సవరించాలన్న పిటిషన్‌పై 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు



**బెంగళూరు:**గృహహింస చట్టాల్లో సంస్కరణలు చేయాలంటూ దాఖలైన పిటిష న్‌ను సుప్రీ ంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమాజమే మారాలని.. అందులో ఏమీ చేయలేమని చెప్పింది. ప్రస్తుతం ఉన్న వరకట్న, గృహహింస చట్టాలు దుర్వి నియో గమవుతున్నాయని.. వాటిని సంస్కర ణించాలని పిటిషన్‌లో కోరారు. చట్టాలను సమీక్షించేందుకు ఓ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బెంగళూరులో ఓ టెకీ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. చట్టబద్ధంగానే తన భార్య వేధింపులకు గురి చేస్తుందంటూ.. చట్టంలోని లొసుగులను బయటపెట్టాడు. టెకీ ఆత్మహత్య తర్వాత వరకట్నం, గృహహింస చట్టాల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున చర్చ ప్రారంభమైంది. ఈ క్రమంలోనే చట్టంలో సంస్కరణ తీసుకురావాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను సమీక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయ నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రలతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. సమాజమే మారాలని.. ఇందులో కోర్టులు ఏం చేయలేమని బెంచ్ స్పష్టం చేసింది. వివాహ నమోదు సమయంలో ఇచ్చిన కానుకలను సైతం నమోదు చేయాలని ఆయన తివారీ డిమాండ్ చేశారు. దాంతో పాటు ఐపీసీ సెక్షన్ 498ఏకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను అమలు చేయాలని కోరారు. చట్టాల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా అమాయక వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చని.. చట్టం ఉద్దేశం సైతం నెరవేరుతుందని పిటిషనర్ పేర్కొన్నారు.

## ప్రియుడితో కలసి భర్తను చంపిన భార్య.. నలుగురు అరెస్ట్



**సంగారెడ్డి :** వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని భావించిన భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది ప్రియుడు సహా మరో ముగ్గురితో కలసి భర్తను హత్య చేయించింది. నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..మూడురోజుల క్రితం తన భర్త అదృశ్యం అయ్యాడని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూర్ గ్రామ శివారులో మృత దేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడు కామారెడ్డి జిల్లా బిక్కు నూర్ మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన మాలే నారాయణ (45) గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం.. 14 సవరణలకు కమిటీ ఆమోదం



**అమరావతి :**వక్ఫ్ బోర్డ్ అధికారాలకు కోత పెడుతూ మోదీ సర్కార్ తీసుకొచ్చిన 'వక్ఫ్ సవరణ బిల్లు'కు ఆమోదం లభించింది. ఈ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇవాళ సమావేశమైన పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సభ్యులు ప్రతిపాదించిన మొత్తం 14 సవరణలను జేపీసీ ఆమోదించింది. విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి.కాగా, వక్ఫ్ సవరణ బిల్లుకు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన ప్యానెల్‌కు బీజేపీ ఎంపీ జగదాంబి పాల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఆయన సమక్షంలో జేపీసీ కమిటీ ఇవాళ సమావేశమైంది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.కాగా, ఈనెల 24న జరిగిన వక్ఫ్ ప్యానల్ సమావేశం రసాభాసగా సాగిన విషయం తెలిసిందే. జేపీసీ చైర్మన్ జగదంబికా పాల్ ప్రొసీడింగ్స్ ద్వారా తమపై ఒత్తిడి తీసుకువస్తూ ఇష్టారీతిగా అజెండాను మార్చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలియజేయడంతో సమావేశానికి హాజరైన 10 మంది ప్రతిపక్ష సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. ప్రొసీడింగ్స్‌ని ఓ ప్రహసనంగా మార్చేసిన చైర్మన్ జగదంబికా పాల్ ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు జేపీసీ సమావేశంలో ఆరోపించారు. ఈ ఆరోపణలను ఖండించిన చైర్మన్ సమావేశాన్ని అడ్డుకోవడానికే సభ్యులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## దాహంతో అల్లాడిపోయిన కోతి.. అది ఏం చేసిందంటే?



**న్యూఢిల్లీ:** ఒక కోతి దాహంతో అల్లాడిపోయింది. స్కూల్ విద్యార్థి బ్యాగ్ నుంచి వాటర్ బాటిల్ తీసుకునేందుకు అది ప్రయత్నించింది. ఆ బాలుడి తల్లి దీనిని గమనించి వెంటనే స్పందించింది. ఆ వాటర్ బాటిల్ మూత తెరిచి కోతి దాహాన్ని ఆమె తీర్చింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కొందరు స్కూల్ విద్యార్థులు ఒక బస్టాంప్ వద్ద ఉన్నారు. ఇంతలో బాగా దాహంతో ఉన్న ఒక కోతి అక్కడకు వచ్చింది. ఒక విద్యార్థి స్కూల్ బ్యాగ్‌లో ఉన్న వాటర్ బాటిల్ తీసుకునేందుకు ప్రయత్నించింది.కాగా, తన కుమారుడు స్కూల్ బ్యాగ్ పైకి కోతి దూకడాన్ని అతడి తల్లి చూసింది. కొడుకు భద్రతతోపాటు ఆ కోతి అవసరాన్ని ఆమె గ్రహించింది. వెంటనే కుమారుడి స్కూల్ బ్యాగ్ నుంచి వాటర్ బాటిల్‌ను ఆమె తీసింది. దాని మూత తెరిచింది. దాహంతో అల్లాడిపోయిన ఆ కోతికి నీటిని తాగించింది. దాహం తీరిన ఆ కోతి అక్కడి నుంచి దూరంగా వెళ్లింది.మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో నెటిజన్లు స్పందించారు. కోతి దాహం తీర్చిన విద్యార్థి తల్లిని మెచ్చుకున్నారు. ఎంతైనా తల్లి తల్లేనని కొందరు కొనియాడారు. ఎవరి అవసరాలు ఏమిటో అన్నది మాతృమూర్తులు గ్రహించి వాటిని తీరుస్తారని ప్రశంసించారు.

## రోడ్డు వేయాలంటే పొలాల్ని డిస్టర్బ్ చేయక్కర్లేదు

రోడ్డు వేయాలంటే వందలాది ఎకరాల భూమిని సేకరించటం.. ఈ క్రమంలో వారికి జరిగే నష్టం.. కష్టం అంతా ఇంతా కాదు.రోడ్డు వేయాలంటే వందలాది ఎకరాల భూమిని సేకరించటం.. ఈ క్రమంలో వారికి జరిగే నష్టం.. కష్టం అంతా ఇంతా కాదు. రోడ్డు వేసేందుకు వ్యవసాయ భూమిని డిస్ట్రబ్ చేయకుండా నిర్మించటం సాధ్యమా? అని ప్రశ్నిస్తే.. మన అధికారులు కానీ.. పాలకులు కానీ నో అంటే నో అనేస్తారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందన్న దానికి నిదర్శనంగా చైనా పాలకులు చేపట్టిన ఈ తరహా పనుల్ని మనం ఎందుకు చేయలేం? అన్నది ప్రశ్న.ఈ ఫోటోను చూసిన తర్వాతైనా.. మన వాళ్ల ఆలోచనల్లో మార్పులు వస్తుందని ఆశిద్దాం. ఒక రోడ్డును వేసేందుకు.. అది కూడా 126 కిలోమీటర్ల పొడవున రోడ్డు అంటే మాటలు కాదు. ఒకవేళ మనదగ్గరే ఇలాంటి ప్రాజెక్టే చేపడితే వేలాది ఎకరాల భూమిని సేకరించేస్తుంటారు. అందుకు భిన్నంగా చైనా పాలకులు చేపట్టిన ఒక ప్రాజెక్టు గురించి తెలిస్తే.. ఇలా కూడా చేయొచ్చా? అన్న విస్మయానికి గురవుతాం.దే సమయంలో.. ప్రాజెక్టుల పేరుతో వందలాది ఎకరాల్ని సేకరించేందుకు పడేందుకు కిందా మీదా పడుతుంటారు. వేలాది మందిని ఆందోళనకు గురి చేసే తీరుకు భిన్నంగా చేపట్టిన ప్రాజెక్టు కొత్త ఆలోచనలకు తెర తీస్తుందని చెప్పాలి. హుబే ప్రావిన్స్ లోని 126 కిలోమీటర్ల పొడవైన వుహాన్ – యాంగ్ షీన్ హైవేను నిర్మించారు.దీని కోసం ఎలాంటి వ్యవసాయ భూముల్ని తీసుకోకుండానే అంత భారీ రహదారిని నిర్మించిన వైనం ఆసక్తికరంగా మారింది. ఇంత పొడవైన రహదారి వెంట చెరువులు.. పంట పొలాలు ఉన్నాయి. అయితే.. పంటలకు ఇబ్బంది కలగకుండా ఎత్తైన స్తంభాలు నిర్మించారు. దీంతో పంట పొలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ రహదారిని



నిర్మించటం విశేషం. ఈ హైవేను చూసిన మన పాలకులు ఆ దిశగా నిర్ణయం తీసుకుంటే.. అనవసరమైన సమస్యలకు పరిష్కారం లభించినట్లు అవుతుంది.

## ఫేస్ బుక్ లో తోపుదుర్తి బ్రదర్స్ ను ప్రశ్నించాడు.. రైలు పట్టాలపై శవమై తేలాడు!



**అనంతపురం:**ఫోటోల్ని ఫేస్ బుక్ లో పోస్టు చేసినప్పటి నుంచి తన కొడుకును రాజశేఖర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడినట్లుగా వాపోయాడు.గత ప్రభుత్వంలో తనను వేధింపులకు గురి చేశారంటూ వైసీపీకి చెందిన నేతలపై ఇటీవల ఫేస్ బుక్ లో ప్రశ్నించిన యువకుడు ఒకరు అనుమానాస్పద రీతిలో రైలు పట్టాలపై శవంగా తేలటం సంచలనంగా మారింది. దీనికి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని తోపుదుర్తి గ్రామం వేదికగా మారింది. షాకింగ్ గా మారిన ఈ ఉదంతంలోకి వెళితే.. తోపుదుర్తి గ్రామానికి చెందిన 24 ఏళ్ల మహేశ్వరరెడ్డి ఇటీవల ఫేస్ బుక్ లో వైసీపీ హయాంలో తోపుదుర్తి సోదరులు తనపై అక్రమ కేసులు పెట్టారని.. వేధింపులకు గురి చేసినట్లుగా ఫేస్ బుక్ లో పోస్టు పెట్టాడు.2019లో తెలుగుదేశం పార్టీకి సహకరించారన్న కారణంగా తన కొడుకుపై రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడు రాజశేఖర్ రెడ్డి కోపం పెంచుకున్నట్లుగా మహేశ్వరరెడ్డి తండ్రి మీడియా ముందు ఆరోపణలు చేశారు. తమను వేధింపులకు గురి చేసే క్రమంలో తమ భూమిని సైతం ఆన్ లైన్ నుంచి తొలగించినట్లుగా వాపోయారు. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన పరిటాల శ్రీరామ్ ను తన కొడుకు కలిశాడని.. దీనికి సంబంధించిన ఫోటోల్ని ఫేస్ బుక్ లో పెట్టాడని చెప్పారు. ఫోటోల్ని ఫేస్ బుక్ లో పోస్టు చేసినప్పటి నుంచి తన కొడుకును రాజశేఖర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడినట్లుగా వాపోయాడు.స్వాగతించిన భారతీయులకే ట్రంప్ షాక్... మరోసారి తెరపైకి ఈసీఎఫ్ఆర్ సర్వే!ఇదిలా ఉండగా.. మహేశ్వర్ రెడ్డి మరణం అనుమానాస్పదంగా మారిందన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. దీనికి కారణం.. మరణానికి కాసేపటి ముందు వరకు సరదాగా స్నేహితుడితో గడపటమేనని చెబుతున్నారు. శనివారం రాత్రి పాలచెర్లకు చెందిన మురళీ అనే యువకుడితో కలిసి సోములదొడ్డి గ్రామంలోని బస్టాపు వద్దకు వెళ్లటం.. అక్కడ కాసేపు గడపటం.. తనకు కాస్త పని ఉందని.. పని పూర్తి చేసుకున్న తర్వాత తాను ఫోన్ చేస్తానన్న మహేశ్వర్ రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. పని పూర్తి అయ్యిందని సోములదొడ్డికి రావాలంటూ రాత్రి పదిన్నర గంటల వేళలో మహేశ్ రెడ్డి ఫోన్ మెసేజ్ చేశాడు. అటవీ ప్రాంతంలో 'మ్యాన్ ఈటర్' మృతి... చంపింది ఎవరు?దీంతో సదరు యువకుడు టూ వీలర్ మీద సోములదొడ్డికి వచ్చాడు. అక్కడ మహేశ్వర్ రెడ్డి కనిపించలేదు. దీంతో అతని ఫోన్ లో మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ఫోన్ స్విచాఫ్ వచ్చింది. దీంతో అతడు మహేశ్వర రెడ్డి కుటుంబ సభ్యు లకు.. బంధువులకు ఫోన్ చేయగా.. వారంతా వెతకటం మొ దలు పెట్టారు. ఈ క్రమంలో సోములదొడ్డి.. నాగిరరెడ్డి గ్ర్రమాల మధ్య రైలు పట్టాల పక్కన శవంగా కనిపించాడు. దీనిపై స్థాని కంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఏఐతో ప్రపంచం ఇంత ప్రమాదంలో ఉందా?

**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఈ దశాబ్దపు సాంకేతిక సంచలనం అని ఒకరంటే.. సరికొత్త సాంకేతిక విప్లవం అని మరొకరు అంటారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఈ దశాబ్దపు సాంకేతిక సంచలనం అని ఒకరంటే.. సరికొత్త సాంకేతిక విప్లవం అని మరొకరు అంటారు. ఇదొక అద్భుతం అని, మానవాళికి ఇందెంతో ప్రయోజనకరమని చెబుతుంటారు. ఇదే సమయంలో... దీనివల్ల వాటిల్లే ఉపద్రవాలపైనా విపరీతమైన చర్చ జరుగుతుంది. ఈ సమయంలో ఏఐ 'రెడ్ లైన్' దాటేసిందా అనే విషయం ఇప్పుడు సంచలనంగా మారింది.అవును... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి సంబంధించిన ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగమా ఏఐ సెల్ఫ్ రిప్లికేషన్ (స్వీయ ప్రతిరూపణ) గణనీయమైన సామర్థ్యాన్ని సాధించిందని.. ఇది రెడ్ లైన్ ను దాటేసిందని.. ప్రీప్రింట్ డేటాబేస్ లో ప్రచురించబడిన ఓ అధ్యయనం తెరపైకి తెచ్చింది. దీనిపై శాస్త్రీయ సమాజం తీవ్ర



ఆందోళన చెందుతుందని అంటున్నారు.ఇందులో భాగంగా... మెటా, అలీబాబా లకు చెందిన రెండు ప్రముఖ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్.ఎల్.ఎం) మానవ ప్రమేయం లేకుండా తమను తాము క్లోన్ చేసుకునే సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. 90 శాతం ప్రయోగాత్మక ట్రయల్స్ లో వాటికవే ప్రత్యేక కాపీని సృష్టించడంలో విజయం సాధించాయని అంటున్నారు.దీంతో... ఈ సెల్ఫ్ క్లోనింగ్ అనేది ఏఐ వ్యవస్థల నియంత్రణ, భద్రత గురించిన ఆందోళన పెంచుతున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థలు మానవ పర్యవేక్షణకు మించి అభివృద్ధి చెందడం.. లేదా, మానవ ప్రయోజనాలకు ముప్పుగా మారడం అనేది ఇప్పుడు తీవ్ర ఆందోళనగా ఉందని చెబుతున్నారు.
ఇదే సమయంలో.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థలపై కఠినమైన నియంత్రణ చర్యల అవసరాన్ని ఈ తాజా పరిణామం ఎత్తి చూపిస్తుందని అంటున్నారు. హార్డ్ వేర్ లోపాలను పరిష్కరించడానికి సిస్టం ను రీబూట్ చేస్తుందని చెబుతున్నారు. మానవ సహాయం లేకుండా విజయవంతమైన సెల్ఫ్ రిప్లికేషన్ అనేది ఏఐకి మనిషిని అధిగమించడానికి అవసరమైన దశ అని, ఇది ముందస్తు సంకేతమని చెబుతున్నారు.

## సాయిరెడ్డి సన్యాసం అందుకే.. కేతిరెడ్డి క్లారిటీ!

**అమరావతి :**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించిన తర్వాత ఈ అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత చర్చ జర్నుగుతోంది. వైసీపీ సీనియర్ నేత వి.విజయసాయిరెడ్డి రాజీనామాపై చర్చ కొనసాగుతూనే ఉంది. ఆకస్మాత్తుగా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి.. ఏకంగా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. అయితే తన నిర్ణయం వెనుక ఎలాంటి రాజకీయ, ఆర్థిక అంశాలు లేవని చెబుతున్నప్పటికీ ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతూనే ఉన్నారు. ఈ విషయంలో టీడీపీ ఘాటుగా స్పందిస్తుండగా, వైసీపీ నుంచి పెద్దగా ఎవరూ మాట్లాడలేదు. అయితే ఆ పార్టీలో విలక్షణ నేతగా పేరొందిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాత్రం విజయసాయిరెడ్డి రాజీనామాకు ఓ ఇంట్రెస్టింగ్ పాయింట్ ఉందంటూ తేల్చిచెప్పారు.
రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించిన తర్వాత ఈ అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత చర్చ జర్నుగుతోంది. ఆకస్మాత్తుగా ఆయన రాజీనామాకు కారణమేమై ఉంటుందని అంతా ఆరా తీస్తున్నారు. వైసీపీ అధిష్ఠానం ఈ విషయంలో సాయిరెడ్డి నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు ఎక్స్ లో ప్రకటించింది. కానీ, ఆ పార్టీ నేతలు ఎవరూ సాయిరెడ్డి రాజీనామా ఉపసంహరించుకోమని అడగలేదు. ఇదే సమయంలో సాయిరెడ్డి ఎందుకు రాజీనామా చేయాల్సివచ్చిందన్న విషయమూ ఎవరూ చెప్పలేదు. కానీ, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మాత్రం వీఎస్ఆర్ రాజీనామాకు ఇదే కారణమని మీడియాలో ప్రకటించారు.వైసీపీ రాజ్యసభాపక్ష నేతగా ఉన్న విజయసాయిరెడ్డి గతంలో ఉత్తరాంధ్ర పార్టీ ఇన్ చార్జిగానూ వ్యవహరించారు. ఆ సమయంలో ఆయన పనితీరుపై చాలా ఆరోపణలు వచ్చాయి. దీంతో వైవీ సుబ్బారెడ్డిని విజయసాయి స్థానంలో ఇన్ చార్జి చేశారు. అయితే ఎన్నికల్లో దారుణ ఓటమికి విజయసాయిపై వచ్చిన ఆరోపణలు కొంత కారణమనే అభిప్రాయం ఆ పార్టీలో వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో కాకినాడ సెజ్, సీపోర్టు



వాటాల బదిలీ కూడా విజయసాయిరెడ్డికి ఇబ్బందిగా మారిందని అంటున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నేతల అవినీతి విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. అవినీతి కేసుల్లో ఇప్పటికే చాలా మంది ముఖ్యమంత్రులను రాష్ట్రాల మంత్రులను అరెస్టు చేయించింది. ఇలాంటి సమయంలో సాయిరెడ్డి ఏమీ అతీతుడు కాదంటూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వ్యాఖ్యానించారు. అంటే కేతిరెడ్డి ప్రకటన ప్రకారం కాకినాడ సీపోర్టు వాటాల బదిలీ కేసే సాయిరెడ్డి రాజకీయ సన్యాసానికి కారణమైందని వైసీపీ క్లారిటీ ఇచ్చినట్లైంది. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని కేతిరెడ్డి చెబుతున్నా, పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చను ఆయన బయటపెట్టారని అంటున్నారు.కాకినాడ పోర్టు కేసు తప్పా సాయిరెడ్డి ఆకస్మిక నిర్ణయానికి మరో కారణం లేదని కేతిరెడ్డి అభిప్రాయపడుతున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే కేసుల నుంచి బయటపడొచ్చని సాయిరెడ్డి భావించి ఉండొచ్చని ఆయన విశ్లేషిస్తున్నారు. కేతిరెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో సాయిరెడ్డి కేసులపై బీజేపీ ఫోకస్ చేసిందనే విషయం అర్థమవుతోందని అంటున్నారు. దీంతో త్వరలో ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**సుల్తానాబాద్,జనవరి 27:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. టేబుల్ టెన్నిస్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఏం సంప్రీత్, కోచ్ సత్యనారాయణ ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఎంఈఓ రాజయ్య లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, జాతీయ స్థాయి పోటీలు ఫిబ్రవరి 4 నుండి 7వ తేదీ వరకు మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొంటారని కోచ్ సత్యనారాయణ తెలిపారు. కలెక్టర్ విద్యార్థిని, ప్రిన్సిపల్ కృష్ణప్రియ,
కోచ్ సత్యనారాయణ ను అభినందించి శాలువాతో సన్మానించారు. విద్యార్థి జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తాయని, అలాగే రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు.

# సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తాం జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి కృష్ణారావు





**కోరుట్ల , జనవరి 27:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన యువజన సంఘం కు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి, పాలకమండలి సభ్యులు జువ్వాడి నర్సింగా రావు, జువ్వాడి కృష్ణారావు లను వేరువేరుగా కలిసి శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్ రావు సంఘ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఆయన ఇచ్చిన నిధులతోనే సంఘ భవనము నిర్మాణము ప్రారంభం జరిగిందని అన్నారు. రత్నాకర్ రావు సంఘ అభివృద్ధికి చేసిన సేవలను తమ సంఘ సభ్యులము మర్చిపోమన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ సంఘానికి సంబంధించిన మిగతా అభివృద్ధి పనుల కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గోరు మంతల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్ల మైఖేల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల నాయకులు బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, తేలు కంటి శంకరయ్య తదితరులు ఉన్నారు

# భద్రాచలం నేటి గద్దర్ నూతన కేలండర్ ను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 :**భద్రాచలం సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నేటి గద్దర్ నూతన క్యాలెండర్ ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు చేతులమీదుగా ఆవిష్క రించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ వంకా వరాల బాబు మద్రాస్ విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి . స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ పాల్గొన్నారు

# గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించండి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**ఐటిడిఎ, అటవీ శాఖ అధికారులకు వినతి**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 :**కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మాం ంమూల ఏజెన్సీ గ్రామాల పోడు రైతులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు కోసం విద్యుత్, మోటార్ల ఏర్పాటు చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. మండ లంలోని లక్ష్మిపురం, బొజ్జలగూడెం, చింతకుంట గ్రామపంచాయతీల్లో పర్యటించి అక్కడి పోడు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు వినతిపత్రం అందించి ఐటిడిఎ అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ మూడు గ్రామపంచాయతీల్లోని గిరిజన రైతులు అనాదిగా పోడు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరి భూములకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు 120 మంది గిరిజన రైతులు తమ భూములకు విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయాలనీ దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. అధికారులు స్పందించి త్రి పేస్ విద్యుత్, బోర్లు ఏర్పాటు చేయడంద్వారా గిరిజనులకు సాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు. సాబీర్ పాషా వెంట మండల నాయకులు దార శ్రీనివాస్, వర్స రామస్వామి, జోగా రామయ్య, కంటెం సత్యనారాయణ, రాజశేఖర్ తదితరులు వున్నారు.

# రేపటి నుండి సిద్దిపేట ముర్షద్ గడ్డ దర్గా ఉర్సె షరీఫ్ ఉత్సవాలు



**సిద్దిపేట జిల్లా :**జిల్లా కేంద్రంలోని ముర్షద్ గడ్డ దర్గా ఉర్సె ఉత్సవాలు బుధవారం నుండి శుక్రవారం వరకు నిర్వహించనున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి ఖాజా మహమ్మద్ హకీం షరీఫ్ చిష్తి తెలిపారు. సోమవారం స్థానిక దర్గాలో నిర్వహించిన సమావేశంలో ఉర్సె ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, క్యాలండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి ఖాజా మహమ్మద్ హకీం షరీఫ్ చిష్తి మాట్లాడుతు మత సామరస్యానికి ప్రతీకగా ఈ దర్గా విరాజిల్లుతుందన్నారు. ఈ ఉత్సవాలకు కేవలం సిద్దిపేట నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుండి భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారన్నారు. ఈ నెల 29న సమాది పవిత్ర స్నానం, గంధారాదణ, జ్ఞానమత ఖవ్వాలి, 30న దీపాలంకరణోత్సవం, 31న పవిత్ర ఖురాన్ పఠనం, వేదాంత హరతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉర్సె ఉత్సవాలను పురస్కరించుకుని మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదాన కార్యక్రమం, ప్రత్యేక హెల్త్ క్యాంప్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జానశీన్, సాబేర్, షరీఫ్ చిష్తి, ట్రస్ట్ సభ్యులు ఖాజా ఫైజుద్దీన్ చిష్తి, అఫ్జలుద్దీన్ చిష్తి , ప్రభు చిష్తి, నాయబ్ రెడ్డి చిష్తి, తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాకు వెళుతున్నారా.. విమాన టికెట్ల ధరలతో తడిసిమోపెడు.. తగ్గింపుపై డీజీసీఏ ఫోకస్..!



**ఉత్తరప్రదేశ్ :**ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళా జోరుగా సాగుతోంది. సిద్ధులు, సన్యాసులు మొదలు వివిధ రంగాల ప్రముఖుల వరకూ ప్రతి ఒక్కరూ ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన టికెట్ల ధరలు ఆకాశాన్నంటుతున్నా యన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో కేంద్ర పౌర విమానయానశాఖ అప్రమత్తమైంది. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనేందుకు ముందుకు వస్తున్న ప్రయాణికుల నుంచి ఇబ్బడిముబ్బడిగా టికెట్ల ధరలు పెంచేసి ఎయిర్‌లైన్స్ సొమ్ము చేసుకుంటున్నాయి.ఫిబ్రవరి 26 వరకూ మహా కుంభమేళా జరుగనున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన సర్వీసులు కూడా పెరుగుతాయి. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థల ప్రతినిధులతో పౌర విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ గత వారం సమావేశమై అదనపు విమాన సర్వీసులు నడపాలని కోరింది. టికెట్ల ధరలు తగ్గించాలని అభ్యర్థించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం నేరుగా విమాన టికెట్ల ధరలను డీజీసీఏ నియంత్రించలేదు.ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు 132 విమాన సర్వీసులతో నెలవారీగా 80 వేల మంది ప్రయాణికులను తరలిస్తున్నాయి. గతేడాది ఎనిమిది నగరాల నుంచి విమానాలు ప్రయాగ్‌రాజ్‌కు నడిస్తే, ప్రస్తుతం 17 నగరాల నుంచి నేరుగా ప్రయాగ్‌రాజ్‌కు వెళుతున్నాయి. ప్రత్యక్షంగా, కనెక్టింగ్ విమాన సర్వీసులు 26 నగరాలను అనుసంధానించాయి. శ్రీనగర్, విశాఖపట్నం నుంచి దేశంలోని సర్వీసులు నడుస్తున్నాయి.

# 23వ, వార్డు ప్రజల ఆదరణ మరువలేనిది వార్డు ప్రజలందరికీ పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు

**రెండుసార్లు గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా**
**ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధికి శక్తి**
**వంచన లేకుండా కృషి చేశా**
**అవినీతి అక్రమాలు, లంచాలు, సెటిల్ మెంట్స్**
**కుతావు లేకుండా పనిచేశా**
**కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా**
**నిలిచాసేవకుడిగా పని చేశా**
**వై శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్**
**సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 :**
వార్డుతోపాటు కొత్తగూడెం మున్సిపల్ ప్రజా సమస్యల పరిష్కారం సమగ్ర అభివృద్ధి కోసం పోరాడాకౌన్సిలర్ గా వార్డు అభివృద్ధికి సాధించిన పనులు వివరాలు మీ ముందు ఉంచుతున్నానువార్డులో అన్ని ప్రధాన రోడ్లు, గల్లీ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టులు, నిర్మాణం పూర్తి చేయటం జరిగింది
వార్డు ప్రజలకు చిన్న చిన్న ఫంక్షన్లకు, డ్వాక్రా మహిళ సంఘాల సమావేశాలకు ఉపయోగ కోసం 50 లక్షల నిధులు సాధించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం చేపించటం జరిగిందికిన్నెరసాని మంచినీళ్లను ప్రతిరోజు టైం ప్రకారంగా అందించాలని పోరాడుతూనే.. వార్డులో రెండు పవర్ బోర్లు సాధించి నిర్మాణం చేసి పబ్లిక్ టాప్స్ ఏర్పాటు చేయడం జరిగింది వార్డులో కరెంటు సమస్యల పరిష్కారానికి కరెంటు పోల్స్, తీగలు, లైట్లు వేయించడం నాలుగు ట్రాన్స్ ఫార్మర్స్‌ఏర్పాటు చేసిలో వోల్టేజి సమస్యను పరిష్కరించడం జరిగింది32 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు 20 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు ప్రస్తుత ప్రజాపాలనలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇప్పించుట కోసం కృషి చేయడం జరుగుతుందిగతంలో వస్తున్న 259 ఆసరా పింఛన్లు కాకుండా మరో 54 మందికి కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేపించడం జరిగింది. ఇంకా మిగిలి ఉన్న ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పింఛన్లు ఇప్పించడానికి కృషి చేయటం జరుగుతుంది69 మంది అక్కా చెల్లెమ్మలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఒక్క రూపాయి లంచం లేకుండా ఇప్పించడం జరిగింది
ఉజ్వల గ్యాస్ కనెక్షలను అర్హులైన 69 మందికి ఇప్పించడం జరిగిందిక్యాస్ట్, ఇన్ కమ్, బర్త్, డెత్, తదితర సర్టిఫికెట్స్ సుమారు 690 మందికి ఆఫీసులు చుట్టూ స్వయంగా తిరిగి ఇప్పించటం జరిగింది76 జిఓ ద్వారా 299మందికి రిజిస్ట్రేషన్ పట్టాలు ఒక్క రూపాయి లంచం లేకుండా ఆఫీసులు అధికారులు చుట్టూ తిరిగి ఇప్పించటం జరిగిందిఅంతేగాకుండా కరోనా కష్టకాలంలో కూరగాయలు, పండ్లు, గుడ్లు, భోజనం ప్యాకెట్స్ నిత్యవసరాలు, మందులు పంచడంతోపాటు బ్లీచింగ్, స్ప్రే ,చేపిస్తూ ప్రజలకు అండగా ధైర్యంగా నిలబడటం జరిగింది
పట్టణ ప్రగతి పచ్చదనం పరిశుభ్రత తదితర అనేక కార్యక్రమాలతో వార్డులో పారిశుధ్యం ,రోడ్లు కాలువల క్లీనింగ్, బ్లీచింగ్ దోమల నివారణకు అనేక సార్లు ఫాగింగ్ చేపించటం జరిగిందివార్డులో రోజు పారిశుధ్యం తడి పొడి చెత్త సేకరణ కోసం ట్రాలీ ఏర్పాటు చేయిపించడం జరిగింది. అదేవిధంగా వార్డులో ప్రజలందరూ తడి పొడి చెత్త వేరు చేయటం కోసం 690 కుటుంబాలకు చెత్త బుట్టలు పంపిణీ చేయడం జరిగింది
అట్లాగే వార్డులో ఇంటి నెంబర్లలో కూడిన వీధి బోర్డులు మరియు సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు మంజూరి చేపించి ఉంచడం జరిగిందిప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు గాయపరుస్తున్న కుక్కలు కోతులు నివారణ కోసం అనేకసార్లు మున్సిపల్, జిల్లా కలెక్టర్, అధికారులకు విన్నవించి బోన్లు తెప్పించి నాలుగు విడతలుగా 500 కోతులను మూడుసార్లు 39 వీధి కుక్కలను, అనేకసార్లు పాములను కూడా పట్టించడం జరిగింది. ఇంకా ఈ సమస్య పూర్తి పరిష్కారానికి కృషి చేయాలిభవిష్యత్తులో పదవి ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సహకారంతో మరియు జనహృదయనేత రాష్ట్ర
మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్న అండదండలతో రాష్ట్ర మంత్రులు గౌరవనీయులు మల్లు బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వర రావు గౌరవ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు కాంగ్రెస్ పెద్దల సహకారంతో నా శక్తి వంచన లేకుండా ప్రజలకు అండగా ఉంటానని.అదేవిధంగా మీ అందరి ప్రేమ ,ఆప్యాయతలు, ఆదరణ.ఎప్పటిలాగే ఉండాలని ఆకాంక్షిస్తుఇట్లు అభినందనలతో.మీ అభిమాన పాత్రుడు వై. శ్రీనివాస్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ ,ఫ్లోర్ లీడర్, సెంటర్ రైల్వే బోర్డు మెంబర్ కూలీ లైన్ కొత్తగూడెం

# నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు




**వరంగల్ :** ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విర్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో,తొమ్మిది సెల్‌ఫోన్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) మణికాల కృష్ణ,57 సంవత్సరాలు, గ్రామం మోరంపల్లి బంజర గ్రామం, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 2) ఎర్రగొల్ల శ్రీనివాస్ 36 సంవత్సరాలు,కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా 3) బిజిని వేముల వెంకటయ్య,57 సంవత్సరాలు, కుర్వపేట, వేల్పనూరు గ్రామం, కర్నూలు జిల్లా,4) దరామ్సోత్ శ్రీను,45 సంవత్సరాలు,నక్రిపేట తండా బుర్గంపాడ్ మండల్, భద్రాద్రి కొతాగుడెం జిల్లా, 5) తేజావత్ శివ,34 సంవత్సరాలు, నక్రిపేట తండ బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 6) గుగ్లోత్ వీరన్న,26 సంవత్సరాలు, ముకమామిడి గ్రామం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం 7) ఉడుతా మల్లేష్, 26 సంవత్సరాలు, కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా.8) ఎర్రగొల్ల అజయ్, 25 సంవత్సరాలు, పెద్దపాపయ్యపల్లి గ్రామం, హుజూరాబాద్ మండలం ఇప్పుడు ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం, హనుమకొండ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు.
ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్లల్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదు అయ్యాయి.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే**
**వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా**
**ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 27 :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశి క్షణా చర్యలు తప్పవని అన్నారు. అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రా చలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహ మాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్ ఉద్యోగం కోసం, న్యాయం కోసం పోరాడుతున్న 8 నెలల గర్భిణి



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 27**
నా పేరు. వకుడ్కర్ జ్యోత్స్న . కౌటాల మండల వాసిని. మొన్నటి తెలంగాణ డిఎస్ సి లో 1:1 లో సెలెక్ట్ అయి, అన్ని అర్హతలు ఉండి సిఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఆర్డర్ కాఫీ తీసుకొన్న కూడా కొంతమంది కావాలని నాకు వచ్చిన ఆర్డర్ కాఫీ నీ కాన్సల్ చేస్తూ 13%ష్ఠ% ర్యాంక్ వచ్చిన వేరొకరికి ఇచ్చారు. రిహబిలిటీలేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి సి ఆర్ ఆర్ నెంబర్ నాకు ఉండి , రెన్యువల్ కోసం అప్లై చేసి అక్నొలెడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. రెన్యువల్ సర్టిఫికెట్ కోసం కలెక్టర్ గారి నుండి ఒక నెల అనుమతి కూడా కోరినాము. నాకు కలెక్టర్ ఇచ్చినా గడువు లోపు ఆర్ సి ఐ రెన్యువల్ సర్టిఫికెట్ డి ఈ ఓ ఆఫీస్ లో సబ్మిట్ చేసాను. తదుపరి నాకు సమాచారం ఇవ్వకుండా నా తర్వాత వ్యక్తికి పోస్టింగ్ ఇచ్చారు. ఆయనకు పోస్టింగ్ ఇచ్చిన 10 రోజుల తర్వాత కాన్సల్ అఫ్ ఆర్డర్ కాఫీ ని నాకు పోస్టల్ ద్వారా మా ఇంటికి పంపించారు. నేను ప్రస్తుతం 8 నెలల గర్భవతిని. నా ఉద్యోగం విషయంలో నాకు ఇవ్వకుండా వేరొకరికి కట్టబెట్టడం వెనుక చాలా అవకతవకలు జరిగినట్టు నాకు చాలా అనుమానంగా ఉంది.ఈరోజు తేది 27.01.2015 (సోమవారం) ప్రజా దర్బార్ లో నాకు న్యాయం చేయగలరని కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ దీనిపై, సానుకూలంగా స్పందిస్తూ దీనిపై విచారణ జరిపిస్తాను అని అన్నారు. నేను కోర్టులో కేసు కూడా వేశాను. కోర్టు కేసు నడుస్తూ ఉండగా 13 వ ర్యాంక్ వ్యక్తికి ఎలాంటి పోస్టింగ్ ఇచ్చారు. కోర్టును కూడా దిక్కరించారు. కావున నాకు న్యాయం జరిగించి నాకు ఇవ్వాల్సిన పోస్ట్ నాకు ఇప్పించ వలసినదిగా కలెక్టర్ని కోరడమైనది.

# ప్రశంస పత్రాలు అందుకున్న సిఐలు



**జోగులాంబ గద్వాల.**
**అల్లంపూర్: జనవరి 27**
2024 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ఠ , అతి ఉత్కృష్టా సేవ పతకాలలో జిల్లా నుండి ఎంపిక అయిన 9 మంది అధికారులలో 8 మంది అధికారులకు మొన్న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు సేవ పతకాలను అందజేయగా సోమవారం ఆలంపూర్ సీఐ రవి బాబు కి జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో సేవ పతకాన్ని అందజేశారు. అలాగే 2024 సంవత్సరానికి గాను శాంతి నగర్ సీఐ టాటా బాబుకు అందించిన ఉత్తమ సేవలకు గాను గణతంత్ర దినోత్సవ ని పురస్కరించుకొని ప్రశంస పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి శ్రీ వై. మోగిలయ్యా పాల్గొన్నారు.

# శ్రీ వాసవి విద్యానికేతన్ అధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్



**మద్నూర్:జనవరి 27,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున మైథిలి మంగళ కార్యాలయంలో శ్రీ వాసవి విద్యానికేతన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పలు అంశాల పైన అవగాహన కల్పిస్తూ మార్చిలో వస్తున్న బోర్డ్ ఎగ్జామ్ గురించి అధైర్య పడకుండా ఉండాలని అన్నారు. ఇటి కార్యక్రమంలో పాఠశాల కరస్పండెంట్ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ వినోద్, డైరెక్టర్ శశికాంత్, స్నేహ, యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వర్షం వ్యక్తం చేసిన మాదిగ సమాజం



**ఎస్ ఆర్ డి జిల్లా మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు ఎం విజయ్ కుమార్**

**సంగారెడ్డి జిల్లా,కంగ్టి, జనవరి 27**
:సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని సంగారెడ్డి జిల్లా మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు ఎం విజయ్ కుమార్,జర్నలిస్టు మిత్రులతో కలిసి సోమవారం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై మాదిగ సమాజం హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.గత ముప్పై సంవత్సరాలుగా వెనుకబడిన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ నియోజకవర్గ ఎంజేఎఫ్ కన్వీనర్ బాబు మాదిగ, కంగ్టి మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వైద్యనాథ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్‌తో కలిసి బైక్‌పై వెళ్తున్న టీచర్.. ఆ తర్వాత ఏం జరిగిందంటే?



**పాట్నా:** ప్రిన్సిపాల్‌తో కలిసి ఒక టీచర్ అతడి బైక్‌పై స్కూల్‌కు వెళ్తున్నది. ఒక లారీ చెట్టు కొమ్మను లాక్కెళ్లడంతో అది విరిగి వారిపై పడింది. ఈ ప్రమాదంలో ఆ టీచర్ మరణిం చగా ప్రిన్సిపాల్ గాయపడ్డాడు.ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మీనాపూర్‌లోని తాలింపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా ఫూల్‌బాబు రాయ్, టీచర్‌గా విశాఖ పని చేస్తున్నారు. సోమవారం ఉదయం వారిద్దరూ కలిసి బైక్‌పై స్కూల్‌కు బయలుదేరారు.కాగా, మార్గమధ్యలో వేగంగా వెళ్లిన లారీకి చిక్కుకున్నది.

# సంతుర్ స్కాలర్‌షిప్ విద్యార్థుల ఇంటింటికి చేరిన ఆర్ఎస్పీ ఆర్మీ టీం మరియు మమత స్వేరో




**చింతల మానేపల్లి : జనవరి 27,**
డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు, సంతుర్ స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆర్ఎస్పీ ఆర్మీ టీం, మమత స్వేరో గంగపూర్, చింతలమనేపల్లి, బాలాజీ అనుకోడా గ్రామాలకు వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలిశారు.ఈ సందర్భంగా, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మాట్లాడుతూ, డాక్టర్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా, ఆడపిల్లల విద్య ఎంతో ముఖ్యమని, సంతూర్ స్కాలర్‌షిప్ ద్వారా ఎంతో మంది ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ స్కాలర్‌షిప్‌ను ఎలా ఉపయోగించుకోవాలో, చదువుపై ఎంతో కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ పిల్లల చదువుకు ఎంతో ప్రోత్సహించాలని కోరారు.

# 30 న గద్వాలకు మందకృష్ణ రాక



**జోగులాంబ గద్వాల అలంపూర్ : జనవరి 27,** : వడ్డేపల్లి మండల కేంద్రంలో శాంతినగర్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభా అధ్యక్షత ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యోసేపు. నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.ఈనెల 30వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గద్వాల జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నారు. కాబట్టి జిల్లా కేంద్రంతో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మినీ ప్రదర్శన కార్యక్రమం ఉంటుంది. అనంతరం జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. కావున జిల్లాలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, ఎమ్మెస్ ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు నాయకులు,తమ మండలం తమ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలను భారీ ఎత్తున ప్రతి ఒక్కరూ డప్పులు తీసుకుని వచ్చి సభను విజయవంతం చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ మస్తాన్. మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కన్వీనర్ అయిజ రాజు .మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు కాశపోగు రాజశేఖర్ .ఎమ్మార్పీఎస్ నాయకులు రాముడు. పాల్గొన్నారు.

# ముద్దాయికి 14రోజుల రిమాండ్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 27**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన దుబ్బుల నరేష్ ను రిమాండ్ పై జైలుకు తరలించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నరేష్ యాక్సిడెంట్ కేసులో కోర్టుకు హాజరు కానందున నాన్బెలబుల్ వారె ం ట్ ఇష్యూ అయింది. ఆదివారం అతనిని అరె స్టు చేసి సిర్పూర్ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజ రు పరచగా 14 రోజుల రిమాండ్ జారీ చేశారు. దా ంతో అతనిని జైలుకు తరలించినట్లు తెలిపారు.

# వాహన చోదకులు రోడ్డు భద్రతను పాటించాలి

**-షేక్ రియాజ్ పాషా,గార్ల ఎస్సై**



**గార్ల :జనవరి 27,** :
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాళ్ల సందర్భంగా గార్ల పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గార్ల ఎస్సై షేక్ రియాజ్ పాషా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత గురించి అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి, భారీ వాహనాలు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఫోన్లో మాట్లాడుతూ ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్త పడాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రశంస పత్రాలు అందుకున్న సిర్పూర్ (టి) మండల అధికారులు




**సిర్పూర్ (టి ) జనవరి 27,** :
కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల తాసిల్దార్ ఆర్.శ్రీని వాస్, ఎంపీడీవో పి.సత్యనా రాయణ, ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహన్ లు ప్రభు త్వ కార్యాలయంలో పారదర్శకత, జవా బుదారీతనం తో నవ సమాజ నిర్మాణమే ధ్యేయంగా, పేద ప్రజలకు అండగా, సామాన్య మాన వునికి తోడుగా, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి విశిష్ట సేవలను అందిస్తున్న తరుణంలో, వారు చేస్తున్న సేవలను ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు గుర్తించి జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా సిర్పూర్ (టి) తాసిల్దార్ శ్రీనివాస్ కు, అదే విధంగా 76 గణతంత్ర దినో త్సవ సందర్భంగా ఎంపీడీవో, పి.సత్యనారాయణ, ఫారె స్ట్ సెక్షన్ అధికారి మోహన్ లకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల చేతుల మీదుగా విధి నిర్వహణ అంకిత భావ విశిష్ట సేవ పురస్కార ప్రశంస పత్రాలను అందుకున్నారు. మండల అధికారులకు ఉన్నత అధికారుల నుండి ప్రశంస పత్రాలు అందడంతో మండలంలోని పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు, మండల ప్రజలు సంతోశం వ్యక్తపరిచి, అధికారులకు అభినందనలు తెలిపి, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఆశాభావం వ్యక్తపరిచారు.

# సమాచార హక్కు చట్టం పోస్టర్లను ఆవిష్కరించిన తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్

**సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**



**హైదరాబాద్ :జనవరి 27,** :సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్,రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ అధికారులచే ప్రశంశలు అందుకున్న మోతిలాల్ నాయక్




**గార్ల: జనవరి 27,** :76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ అటవీశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివిజనల్ పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బానోత్ మోతిలాల్ నాయక్ ను అటవీ డివిజనల్ అధికారి కార్యాల యంవారువిధి నిర్వహణలో చేసిన సేవలను గుర్తించి, అంకితభావంతో అధికారుల మన్ననలు పొంది అటవీ అధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరి ంచిన బానోత్ మోతిలాల్ నాయక్ ను చిన్న బంజారా గ్రామస్తులు తేజావత్ తరుణ్, తేజావత్ మాన్సింగ్, భాను, సురేష్, నరేష్, హీరాలాల్, చాంద్మల్, సుధాకర్, బాలు నాయక్, తదితర నాయకులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**టియుడబ్ల్యూజే, ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల లినాగేశ్వరరావు**



**కోదాడ : జనవరి 27,** : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియు డబ్ల్యూజే,ఐజేయు ) లిజిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు గింజల లిఅప్పిరెడ్డి కోరారు. సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో టియుడబ్ల్యూజె యూనియన్ డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ ఇండ్లు స్థలాలు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలును వర్తింప జేయాలని కోరారు. ప్రభుత్వం హెల్త్ కార్డులు సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. కార్పొరేంట్ వైద్యశాలలో హెల్త్ కార్డులకు సరైన వైద్య సదుపాయం కల్పించడంలో అధికారులు విఫల మైనారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు రాయపూడి చిన్ని, టి యు డబ్ల్యూ జే యూనియన్ దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షులు బాదే రాము, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మల్లికార్జున రావు, కోట రాంబాబు, సతీష్ కుమార్, అలుగుబెల్లి హరినాథ్, పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డులు తెగ తీసుకుంటున్నారు.. 100 రెట్లు పెరిగిన డిజిటల్ లావాదేవీలు..!




**న్యూఢిల్లీ:** గతంతో పోలిస్తే ఇప్పుడు క్రెడిట్ కార్డులు తేలిగ్గా లభిస్తున్నాయి. 2019 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకూ గత ఐదేండ్లలో కస్టమర్లు క్రెడిట్ కార్డులు తెగ తీసుకుంటున్నారు. ఐదేండ్లలో రెండింతలకు పైగా క్రెడిట్ కార్డులు జారీ అయ్యాయి. అదే సమయంలో సేవింగ్స్ ఖాతాతో అనుసం ధానమైన డెబిట్ కార్డులు మాత్రం స్థిరంగా ఉన్నాయని ఆర్బీఐ సోమవారం జారీ చేసిన నివేదికలో తెలిపింది. అదే సమయంలో గత దశాబ్ద కాలంలో డిజిటల్ చెల్లింపులు అసాధారణ రీతిలో వృద్ధి చెందాయని పేర్కొంది. 2019డిసెంబర్‌లో 5.53 క్రెడిట్ కార్డులు జారీ అయితే గతేడాది డిసెంబర్ వరకూ రెండింతలకు పైగా అంటే 10.80 కోట్ల క్రెడిట్ కార్డులు వాడకంలోకి వచ్చాయి. 2013 నుంచి గత దశాబ్ద కాలంలో రూ.772 లక్షల కోట్ల విలువైన 222 కోట్ల డిజిటల్ లావాదేవీలు జరిగాయి. 2013తో పోలిస్తే 2024 నాటికి పరిమాణం రీత్యా 94 రెట్లు, విలువ రీత్యా 3.5 రెట్ల డిజిటల్ లావాదేవీలు నమోదయ్యాయి. 2024లో 20,787 కోట్ల ట్రాన్సాక్షన్స్ జరిగితే వాటి విలువ రూ.2,758 కోట్లు.గత ఐదేండ్లలోనే డిజిటల్ లావాదేవీలు పరిమాణం రూపంలో 6.7 రెట్లు, విలువ రూపంలో 1.6 రెట్లు పెరిగాయి.2019 డిసెంబర్ నుంచి గతేడాది డిసెంబర్ వరకూ డెబిట్ కార్డులు స్వల్పంగా 80.53 కోట్ల నుంచి 99.09 కోట్లకు పెరిగాయి. 2012-13లో 162 కోట్ల డిజిటల్ లావాదేవీలు జరిగితే, 2023-24లో 100 రెట్లు వృద్ధి చెంది 16,416 కోట్ల లావాదేవీలకు దూసుకెళ్లాయి. తొలుత దేశీయంగా అమలు చేసిన యూపీఐ లావాదేవీలు ఇప్పుడు భూటాన్, విస్తరించింది ఆర్బీఐ.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా వల్లే రమేష్ యాదవ్



**నర్సంపేట : జనవరి 7,** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చండమల సుధాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ చెట్టబోయిన విద్యాసాగర్ ఆదేశాల మేరకు నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శిగా వల్లే రమేష్ ను, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు చెట్టుపల్లి విజేందర్,ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ కలిసి నియమించడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు చెట్టుపల్లి విజేందర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిల పని చేస్తుందని సమాచార హక్కు చట్టం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. నూతనంగా ఎంపిక అయిన వల్లే రమేష్, నల్లవెల్లి మండల వైస్ ప్రెసిడెంట్ కడియాల విజయ్ కుమార్ లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మా నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి,జిల్లా కమిటీకి, నియోజకవర్గం కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన సత్తుపల్లి మున్సిపల్ వార్డు ఆఫీసర్



**సత్తుపల్లి : జనవరి 27,** సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుదారుడి నుంచి రూ.2,500 లంచం తీసుకుంటూ 23వ వార్డ్ ఆఫీసర్ ఎన్.వినోద్ ఏసీబీకి పట్టుబడ్డాడు. పట్టణంలోని ఓ జ్యూస్ పాయింట్ వద్ద పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమేష్ బృందం ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలులి

## ఎమ్మెల్సీ దండే విఠల్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 27,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని రుద్రాపూర్, చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ప్రజా పాలన సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరై లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని అందుతాయి అన్నారు. మనది ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డేవిడ్, పీడీ దత్తరాం,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ సిడం గణపతి, మాజీ ఎంపీపీలు బసర్కర్ విశ్వనాథ్, దుబ్బుల నానయ్య, నాయకులు ఉమ మహేష్, బింకరి నారాయణ,రవీందర్ గౌడ్, మండల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాలూరు వాసి కనిపించట్లేదు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జనవరి 27** సాలూరు లో జీగిరాం లో నివసిస్తున్న ఎజ్జల వెంకట్రావు అలియాస్ చిన్న మామిడి పల్లి పెట్రోల్ బంకులో పనిచేస్తున్నారు పనికి వెళ్ళిన వెంకట్రావు డ్యూటీ చేశాక తిరిగి ఇంటికి రాకపోవడంతో తన భార్య అయిన గాయత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతనికి ఇద్దరు పిల్లలు తన బండి నెంబర్ ఏపీ 40డీ బి3886 స్కూటీ అతని తండ్రి చిన్న స్వామి తల్లి జయమ్మ అన్నదమ్ములు పురుషోత్త కుమార్, రాంబాబు ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్ కి సంప్రదించవలసినదిగా కోరారు. 8919802340 6302785790

## మండల పిఆర్టియు అధ్యక్షులుగా సిరిపురం కృష్ణ



**విజయనగరం జిల్లా మెంటాడ: జనవరి 27,** ఎన్నికల అధ్యక్షులు దోశల పరుశురాం ఆధ్వర్యంలో రావాడ రాంబాబు పరిశీలనలో మండలంలోని ఎం ఆర్ సి కార్యాల యంలో సోమవారం పి ఆర్ టి యు నూతన కార్యవర్గమును ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షులుగా సిరిపురం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కిలారి కనకారావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి గొర్లె అప్పలనాయుడు , మండల మాజీ అధ్యక్షులు చెల్లూరి మధు, పి ఆర్ టి యు కార్యకర్తలు, ఉపాధ్యాయులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# బాలవికాస వాటర్ ప్లాంట్ కు లక్ష రూపాయల వితరణ



**ఓదెల : జనవరి 27 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన, బండారి ప్రమీల,తన భర్త బండారి మల్లేశం, జ్ఞాపకార్థం, గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఉసికమల్ల చంద్రమౌళి, చేతుల మీదుగా గ్రామంలోని బాల వికాస నీటి శుద్ధీకరణ ప్లాంటు కు చైర్మన్ ఉప్పుల శ్రీనివాస్, లక్ష రూపాయల నగదును అందజేయడం జరిగింది. రానున్నఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు చల్లని తాగునీటిని తన భర్త జ్ఞాపకార్థం అందించడం తనకు భగవంతుడు ఇచ్చిన వరమని వృద్ధురాలు బండారి ప్రమీల అన్నారు. ఈ కార్యక్రమంలో,వాటర్ ప్లాంట్ ఆపరేటర్ రేగుల సంపత్, కర్ర శ్రీధర్, బండారి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో సంక్షేమ పథకాలకు గిరిజనేతరులను లబ్దిదారులగా ఎంపిక చేయడంచట్ట విరుద్ధం.ఆదివాసి సేన

**ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి**



**ఉమ్మడి ఆదిలాబాద్ :జనవరి 27,:**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, మరియు రైతు భరోసా వంటి నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో పేసా గ్రామసభలకు ముఖ్యంగా పేసా యాక్ట 1996 చట్టం మరియు నిబందనలు, ఎల్ టీ ఆర్ చట్టం, నిబంధనలు పాటించకుండా, గత నాలుగు రోజులుగా జనవరి 21 నుండి 24 వరకు ప్రజాపాలన పేరిట జరిగిన సాదారణ గ్రామసభలలో చదివి వినిపించిన, ప్రచురించిన అర్హుల జాబితాలలో భూబదాలయింపు నిరోధక చట్టం ఎల్.టి.ఆర్-1/59, 1/70, 1359 ఫస్లి చట్టాలకు విరుద్ధంగా ఉన్నటువంటి గిరిజనేతరుల పేర్లు కూడా జాభితాలో చేర్చారు. ఇది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధం అని ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్ రావు మోకాసి వారు తెలిపారు. వారు మాట్లాడుతూ .రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారు కూడా ఆదివాసీ సేన సంఘం తరుపున వేసిన గృహలక్ష్మి పథకం కేసు విషయంలో డబ్లు పి 29444 అఫ్ 2023 ద్వారా లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అనునది ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా గ్రామసభల ద్వారా చేయాలని ఉత్తర్వులు కూడా ఇచ్చి ఉన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక అనునది పేసా చట్టం మరియు నిబందనలు, భూబదాలయింపు నిరోధక చట్టంఎల్ టీ ఆర్ 1/59, 1/70,1359 పేసా చట్టాలకు లోబడే జరగాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అనర్హత కలిగిన గిరిజనేతరులను కూడా ఎంపిక చేసినారు. ఇలా అనర్హత గల గిరిజనేతరులను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం వలన ఏజెన్సీ ప్రాంతంలోప్రభుత్వమే అక్రమవలసలను ప్రోత్సహించినట్లు అవతుంది అనిఆదివాసి సేన నాయకులూ ప్రభుత్వం మరియు అధికారులతీరును తప్పుబట్టారు. ఇకనైనాపాలక ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పథకాల అమలు విషయంలోఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగామాత్రమే కార్యాచరణ ఉండాలి అని అలకాని పక్షంలో తమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో ఆదివాసిసేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఆదివాసీ విద్యార్థి సేన జిల్లా కన్వీనర్ కుంరం చత్రుఘన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదం అధికారులపై వేటు



**జయశంకర్ భూపాలపల్లి: జనవరి 27** : శ్రీకాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదంలో మీడియా ప్రసారం చేసిన కథనాలపై తెలంగాణ దేవాదాయశాఖ స్పందించింది. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈవో మారుతిపై బదిలీ వేటు పడింది. ఆలయ ఈవోను కరీంనగర్ జిల్లా మానుకొండూర్ గుట్టుదుద్దనపల్లి శ్రీఆంజనేయస్వామి ఆలయానికి దేవాదాయశాఖ అధికారులు బదిలీ చేశారు. మారుతి స్థానంలో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయానికి గతంలో ఈవోగా పనిచేసి కొడవటంచ లక్ష్మీనరసింహ దేవస్థానానికి బదిలీ అయిన గ్రేడ్-1 అధికారి మహేశ్‌కు మళ్లీ బాధ్యతలు అప్పగించారు.అలాగే షూటింగ్ సమయంలో విధుల్లో ఉన్న అర్చకుడు రామకృష్ణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. కాగా, ఈనెల 20న అనుమతి లేకుండా ముక్తేశ్వర ఆలయ గర్భగుడిలో సింగర్ మధుప్రియ ప్రైవేటు ఆల్బమ్ షూటింగ్ చేశారు. దీనిపై తీవ్ర వివాదం చెలరేగింది. సాధా రణంగా కాళేశ్వర ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతి ఉండదు. కానీ, ఎలాంటి అనుమతులు లేకుండా మధుప్రియ పాటలు చిత్రీకరించారు. భక్తుల మనోభా వాలను దెబ్బతీసేలా ఉన్న ఈ వివాదంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఘటనపై మీడి యా వరస కథనాలు ప్రచురించింది. దీంతో దేవాదాయశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.

# సిఐ అశోక్ కుమార్ కు గణతంత్ర దినోత్సవ అవార్డు



**అనకాపల్లి : జనవరి 27,** :అనకాపల్లి రూరల్ సిఐ జి.అశోక్ కుమార్ కు గణతంత్ర దినోత్సవ అవార్డు దక్కింది. జనవరి 26 రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని ఈ అవార్డును జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా,అందించారు. తను నిస్వార్థంగా, నిజాయితీగా చేసిన సేవలకు గాను సిఐ అశోక్ కుమార్ కు ఈ అవార్డు దక్కింది. అశోక్ కుమార్ గతంలో జీకే వీధిలో సిఐ గా పని చేస్తున్న సమయంలో మహారాష్ట్రకు చెందిన, గంజాయి వ్యాపారి అయిన సుభాష్ అన్న పవర్ అనే నేరస్తుడు జికే వీధి మండలం ఏబులం గ్రామానికి చెందిన ఆరుగురు గిరిజనులను కిడ్నాప్ కు చేసిన ఘటనలో కిడ్నాప్ కు పాల్పడిన వ్యక్తుల నుండి గిరిజనులను కాపాడి నేరస్తుడయిన అన్నా పవార్‌ను అరెస్టు చేశారు. తను సాహసోపేతంగా గిరిజనులను రక్షించడం, నేరస్తుడిని అరెస్ట్ చేయడం శుభ పరిణామంగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం యూనియన్ హోం మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్ 2023లో సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనా రాయ ణమూర్తి,పలువురు జిల్లా, రెవిన్యూ డివిజన్ స్థాయి, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**కొమురం భీం అసిఫాబాద్ జిల్లా:జనవరి 27,** :పురపాలక సంఘాల పాలక వర్గం పదవీకాలం ఈ నెల 26వ తేదీతో ముగిసినందున జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి సోమవారం బాధ్యతలు స్వీకరిం చా రు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ మున్సిపాలిటీల పాల కవర్గ పదవీకాలం ముగిసినందున ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ అభి వృద్ధికి, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, ము న్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిష్కరించే దిశగా కృషి చేస్తా రని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ప్రతిమకు రంగులు వేయించిన బూర సత్యనారాయణ



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జనవరి 27,** వినాయక చవితి ఉత్సవాలు సాలూరులో అతి వైభవంగా జరుగుతాయి.సాలూరు టౌన్ పరిధి,22 వ వార్డు, మామిడిపల్లి రోడ్ లో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ సంతోషిమాత ఆలయంలో కొలువైన శ్రీ సంతోషిమాత ఆలయంలో వినాయక ప్రతిమకు నందమూరి వీరాభిమాని బి. సత్యనారాయణ తన సొంత ఖర్చులతో రంగులు వేయించారని ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శర్మ పాణిగ్రహీ తెలిపారు. మ్రొక్కులు తీర్చుకున్నారు.జై గణేశ జై జై గణేశా.

# కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జోగులాంబ గద్వాల. అలంపూర్ : జనవరి 27** రాష్ట్ర ప్రభుత్వం కందులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే నియోజకవర్గం లో అలం పూర్ చౌరస్తా, ఐజ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప అన్నారు. సోమవారం నాడు అయిజ మార్కెట్ సబ్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.
కందులకు కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన ? 7550 కనీస మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ సరుకును కొనుగోలు కేంద్రానికి వచ్చే సమయంలో కందులు 12 శాతం లోపే తేమ ఉండాలని, సంబంధిత ఏఈఓ తో పంట ధ్రువీకరణ పత్రం, అలాగే పట్టాదారు పాసుబుక్కు, బ్యాంకు పాస్ బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకొని రావాలని కచరా లేకుండా తీసుకొస్తే వెంటనే తూకం వేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్, అధికారి నాగేష్, సింగల్ విండో కార్యదర్శి మల్లేష్, సిబ్బంది జీవన్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మైబు, కోట్ల కాజా, నేసే వెంకటేష్, పాల్గొన్నారు

# ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రిషి, రిషిత ఎంపిక



**చెన్నారావుపేట: 27 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో సాఫ్ట్ బాల్ పోటీలకు ఏడవ తరగతి విద్యార్థి బండారి రిషి , ఎనిమిదవ తరగతి విద్యార్థి అలువాల రిషిత ఎంపికైనట్లు పాఠశాల హెచ్ ఎం తేజావత్ జయ తెలిపారు.రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 29, 30, 31 తేదీలలో మెదక్ లో జరుగుతాయని ఉప్పరపల్లి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా అత్యుత్తమంగా రాణించిన విద్యార్థులు రిషి, రిషిత మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు ఎస్.సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు,ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్. మొగిలి, జి. సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

# కిడ్నీ రాకెట్ కేసులో కీలక విషయాలు - ఇప్పటి వరకు 9మందిని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్,జనవరి27:** తెలంగాణ వ్యాప్తంగా సంచలనం రేపిన కిడ్నీ రాకెట్ కేసులో కీలక విషయాలు బయటపడ్డాయి. ఎల్బీనగర్ వేదికగా అలకనంద హాస్పిటల్‌లో గుట్టుగా సాగుతున్న కిడ్నీ మార్పిడి రాకెట్ గుట్టు తేల్చారు పోలీసులు. ఈ కేసులో ఇప్పటివరకు 9 మందిని రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో చాలామంది డాక్టర్లు కూడా ఉన్నారు. విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఇక్కడ ఎలాంటి ఇన్కమ్ లేకపోవడంతో కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేసి డబ్బులు సంపాదించాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమంత్ ఇద్దరూ కలిసి భారీగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్లు చేశారు. మొదట డా. అవినాష్ సైదాబాద్‌లో జననీ హాస్పిటల్‌ను స్థాపించాడు. అందులో ఆయనకి ఆశించినంత సక్సెస్ రాకపోవడంతో 2022లో హాస్పిటల్ మూసేశాడు. తర్వాత డాక్టర్ సుమంత్ పరిచయం కావడంతో ఇద్దరు కలిసి సరూర్‌నగర్‌లో అలకనంద హాస్పిటల్ స్థాపించారు. ఈ హాస్పిటల్‌లో గుట్టు చప్పుడు కాకుండా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు నిర్వహించేవారు. ఆరు నెలల వ్యవధిలో సుమారు 20కి పైగా కిడ్నీ ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్ల నిర్వహణ కోసం ఇతర రాష్ట్రాల నుంచి సర్జరీ నిర్వహించే డాక్టర్లను అలకనంద హాస్పిటల్‌కు రప్పించారు.. సర్జరీ చేసే వైద్యుల్లో కీలకంగా తమిళనాడుకు చెందిన డాక్టర్ రాజశేఖర్‌తో పాటు జమ్ము కాశ్మీర్‌కు చెందిన డాక్టర్ సాహెబ్ ఉన్నారు. కిడ్నీలను డొనేట్ చేసేందుకు ఎక్కువగా పేద కుటుంబానికి చెందిన వారే ఆసక్తి చూపిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కిడ్నీ అమ్మితే లక్షల రూపాయలు వస్తాయని ఆశపడి ఎలాంటి నిబంధనలు లేకున్నా సరే ఈ తరహాలో ప్లాన్ చేస్తున్నారు. ఒక్కో కిడ్నీ ఆపరేషన్‌కు దళారులు 60 లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. వీటిలో కిడ్నీ డొనేట్ చేస్తున్న వ్యక్తికి కేవలం 5 లక్షల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. కిడ్నీ ఆపరేషన్ చేసిన వైద్యుడికి ఒక్కో డాక్టర్‌కు 10 లక్షల రూపాయల చొప్పున ఇస్తున్నారు.

# పేద ప్రజలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి



:-మరిపెడ :మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని గిరిపురం గ్రామపంచాయతీ లో గౌరవనీ యులు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ డాక్టర్ రామ్ చందర్ నాయక్ ఆదేశా నుసారం గ్రామ పంచాయతీ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తం అన్నారు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం ,అనంతరం ఆయన మాజీ ఉపసర్పంచ్ భాషపంగు సురేష్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చులు భారమైన పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న వారి సంఖ్య ఇతోధికంగా పెరిగిందన్నారు కార్యదర్శి లావణ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండయ్య ఉపాధ్యక్షులు లింగయ్య తో కలిసి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గిరిపురం మాజీ ఉపసర్పంచ్ భాషపంగు సురేష్ఎస్.కె.యాకూబి.60000.బాదావత్ నీల.40000.బెల్లి లలిత 25000.కొంచు గట్ల మల్లికాంబ 20000.ఈ కార్యక్రమంలో సోమచంద్రయ్య, మైసయ్య, పెద్ద జానీ, బాలాజీ,రెడ్యా, అర్జున్, సత్యం, జనార్ధన్, మనోజ్ ,నరేష్,బెల్లి వీరన్న, బాలు సాయి, ఎంకన్న, చక్రు, మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాగీర్,నార్సింగి, మణికొండ మున్సిపల్ లకు స్పెషల్ ఆఫీసర్ లు



**రాజేంద్రనగర్:** గండిపేట మండలంలోని బండ్లగూడ జాగిర్ మున్సి పల్,నార్సింగి మున్సిపల్, మణికొండ మున్సి పల్, కార్యాలయాల పాలకవర్గం జనవరి 26 వ తేదీన ముగిసింది.దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే క పాలన అధికారులను నియమిస్తూ ఉత్తర్వు లను జారీ చేసింది.ఈ మేరకు బండ్లగూడ జాగీర్,నార్సింగి మున్సిపల్, కార్యాలయాలకు ప్రత్యేక అధికారిగా జాయింట్ డైరెక్టర్ పి.శ్రీధర్, మణికొండ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా శ్రీనివాస్ రావు ను నియ మించడంతో,సోమవారం ఆయా కార్యాలయాల్లో బాధ్యతలను స్వీకరించారు.ముందుగా ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు ఇరువురికి పూల బొకేలను అందజేసిన సాధర స్వాగతం పలికారు.

# ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు



:-మరిపెడ :యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ గార్ల బయ్యారం కొత్తగూడా గంగారం కేస ముద్రం డోర్నకల్ మండలంలో అనుమ తు లు లేని ప్రైవేటు పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వీరబాబు అన్నారు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు ఫీజు కట్టడం లేదని ఫీజుల కోసం ఆరు బయట నిలబెడుతున్నారు విద్యార్థుల ముందు కించపరిచే విధంగా విద్యార్థులను ఫీజుల కోసం వేధిస్తున్నారు ప్రవేట్ పాఠశాలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు లేనియెడల ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ఎదుట ధర్నా నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు సంధ్య స్వాతి ఉమా ప్రియాంక స్వప్న శ్రావణి నిహారిక లహరి నాని సందీప్ తరుణ్ మోహన్ పృథ్వి ప్రణయ్ జీవన్ సంజీవ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ కు సన్మానం

**యువత సేవా కార్యక్రమంలో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలి**

**మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**:-మరిపెడ :**మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మున్సిపల్ కేంద్రంలో 11వ వార్డు లో నూతనంగాఎన్నికైన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుబాషిపంగు రంజిత్ కుమార్, ను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను శాలువలతో సన్మానించినరు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని,మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సీనియర్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు , ఉన్నారు. అనంతరం వేద న్యూస్ పేపర్ క్యాలెండర్ ను, మహబూ బాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సీనియర్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మూడు ఫిర్యాదులు



**రాజేంద్రనగర్:** రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందియాయని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. ఇందులో ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ ప్రాపర్టీ టాక్స్ కు సంబంధించి మూడు ఫిర్యాదులు అందాయని అన్నారు. పరిష్కారం చూపడం జరుగుతుందని డిసి రవికుమార్ అన్నారు.సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లకు సంబంధించిన ప్రజలు తమ సమస్యలపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

**రోడ్డు భద్రత నియమాలు పాటించి**

**సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలి**

**బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్**



**మందమర్రి:**-వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి, వాహనాలు నడిపి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో పట్టణ ఆటో డ్రైవర్లకు, ప్రైవేట్



పాఠశాలల వ్యాన్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథి మంచిర్యాల బృందం వారు పాల్గొని, తమ పాటలతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి, వాహనాలు నడిపి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు దాటేవారు తప్పకుండా ఒక్క క్షణం ఆగి చూసి, రోడ్డు దాటాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబం మొత్తం పై ప్రభావం చూపుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, సూచించారు. లాంగ్ డ్రైవ్ చేసే డ్రైవర్లు విశ్రాంతి ప్రదేశాలలో వాహనాలు ఆపుకొని, విశ్రాంతి తీసుకుని సమయస్ఫూర్తిగా వాహనాలు నడపాలని సూచించారు. పెద్ద పెద్ద వాహన డ్రైవర్లు వాహనాలను పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్కు చేయాలని తెలిపారు. రాత్రి సమయంలో వాహనాలు పార్కు చేసేటప్పుడు పార్కింగ్ లైట్లు తప్పకుండా వేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయాలలో రోడ్లపై వాహనాలు నిలపవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి, వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై రాజశేఖర్, ఏ ఎస్సై మజీద్, పోలీస్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గిరిజన హక్కులను కాపాడాలి

**రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని గౌరవించి షెడ్యూల్ ఏరియా గిరిజన హక్కులను కాపాడాలని, టీఏసీ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి జిఓ 3 స్థానంలో కొత్త జీఓను తీసుకురావాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లోతువాగు ఎస్సార్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ భూక్య శంకర్ నాయక్ అధ్యక్షతన టిజిటిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలోత్ రామారావు హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.జనవరి 26 రోజు భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిన రోజని రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి షెడ్యూల్ ఏరియా గిరిజన హక్కులను కాపాడాలని టీఏసీ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి జిఓ 3 స్థానంలో కొత్త జీఓ తీసుకురావాలని కోరారు.

పదవి విరమణ వయసు పెంపు ఆలోచనను విరమించి 61



సంవత్సరాల నుండి 58 సంవత్సరాలకు కుదిస్తే బాగుంటుందని యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు.తెలంగాణ రాష్ట్రంలో 604 మండలాలకు గాను ఉన్న 44 ఏజెన్సీ మండలాల గిరిజన హక్కులను భారత రాజ్యాంగానికి లోబడి షెడ్యూల్ 5, 6 ప్రకారం పరిరక్షించాలని కోరారు.317 స్పౌజ్ బదిలీల విషయంలో అందరికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. పిఆర్సి ని 45 శాతం ఫిట్మెంట్ తో వెంటనే ప్రకటించాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలిపారు. జిఓ 29 వలన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని వెంటనే ఈ జిఓ ను రద్దు చేయాలని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని,10 శాతం రిజర్వేషన్ అనేది ఓపెన్ కోటా నుండి తీసుకోవాలని కోరారు.

అనంతరం తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఎలక్షన్ కమిటీ సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక జరిగేలా చేశారు. ఎలక్షన్ కమిటీ సభ్యులు బి.శంకర్ ,యన్.శోభన్, బి.బిచ్చ,మోహన్ లాల్, వి.జ్యోతి, హీరాలాల్ పర్యవేక్షణలో జరిగింది.కమిటీ ఎన్నిక.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులుగా వాంకుడోత్ రమేష్ బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా భూక్య శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా గోల్డ్ వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.హతీరాం, యం.బిచ్చ,గౌరవ సలహాదారుడు బి.శంకర్, రాష్ట్ర నాయకులు శోభన్, బన్సీలాల్, బిచ్చా, హరి, బాలు, రమేష్, రామ్ సింగ్, వీరన్న, రవికుమార్, కిషన్, హీరాలాల్, పూల్సింగ్, నర్సింహారావు, లక్ష్మణ్, రామచందర్, గణేష్, సర్వన్, బాలాజీ, చందు, మంగిలాల్, రాంజీ, జంకిలాల్, కిషన్, రాము, రాజేష్, మోహన్ నాగేశ్వరరావు, భిక్కులాల్, భావసింగ్, తారాచంద్, రవికుమార్, మాలు, రవీందర్, కబీర్దాస్, గోపి, మాన్సింగ్, లచ్చు, గోపి, భిక్షం, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ

**-శాస్త్రీయ విద్య సాధనకై పోరాడుదాం**

**-విద్యార్థి అమరవీరుల ఆశాలను కొనసాగిద్దాం**

**- పిడిఎస్యు జిల్లా నాయకులు బానోత్ దేవేందర్**

**:-మహబూబాబాద్** :మహబూబాద్ పట్టణంలోని టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర్ల జూనియర్ కళాశాల నందు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా పిడిఎసు జిల్లా నాయకులు బి దేవేందర్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తూ ప్రభుత్వ




విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులపై పోరాడుతున్న విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు విద్యార్థి అమరవీరుల ఆశయబాటలో పయనిస్తూ సామాజిక పోరాటాల్లో భాగస్వామ్యం అవుతుంది. మహబూబాబాద్ జిల్లా ఏర్పడిన నాటినుండి జిల్లాలోని ప్రభుత్వ విద్యారంగంపై పాలకులు, ప్రభుత్వ అధికారులు సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నారు. సంక్షేమ హాస్టల్స్ సమస్యలకు నిలయాలుగా మారగా జూనియర్, డిగ్రీ కళాశాలలు గాలిలో దీపంగా మిగిలాయి. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోయింది. పిండి కొద్ది రొట్టెల ఎంత డబ్బు ఉంటే అంత విద్య అంటూ విద్యాసంస్థల ప్రవర్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకై, వాటిలోని సమస్యలను పరిష్కరించలని, కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఫీజుల దోపిడీలను నిలువరించాలని ఉద్యమాలను నిర్వహిస్తుంది. ఈ క్రమంలో సంస్థగతంగా కార్యక్రమాలను సమీక్షించు కునే ఒదుకు ఈనెల 31వ తేదీన మహబూబాద్ పట్టణంలోని టీపీటీ ఎఫ్ కార్యాలయం నందు జిల్లా జనతల్ కౌన్సిల్ ని నిర్వహిం చుకోబోతుంది. ఈ జనరల్ కౌన్సిల్ ని జిల్లాలోని ప్రగతిశీల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినేష్, ప్రకాష్ , సాగర్, ప్రవళిక, అనుష, తదితరులు పాల్గొన్నారు.

# యూజీసీ మార్గదర్శకాలపై స్పందించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి

**న్యూఢిల్లీ:** వైస్ చాన్సెలర్ల నియామకంలో యూజీసీ మార్గదర్శకాలపై తెల ంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి స్పందించారు. మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియమించాలనుకోవడం ఏమాత్రం సరికా దన్నారు. యూజీసీ గైడ్‌లైన్స్ ప్రైవేటీకరణను ప్రోత్సహి స్తున్నాయన్నారు. యూజీసీ మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. రాష్ట్రాల యూనివర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలున్నాయని విమర్శించారు. యూనివర్సిటీలు స్వతంత్రంగా ఉండాలన్న ఆయన.. ఈ అంశంపై ఓ కమిటీని వేసినట్లు తెలిపారు. కమిటీ ఇచ్చే నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఖాళీల భర్తీపై త్వరలో ప్రభుత్వ నివేదిక చైర్మన్ పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రొఫెసర్లుగా పదేళ్ల అనుభవం, పాలనా సామర్థ్యంతో పాటు విషయ పరిజ్ఞానం తదితర అర్హతలు ఉన్న



వారిని వీసీలుగా నియమిస్తూ వస్తున్నారు. రాష్ట్రాల గవర్నర్లు వీసీల నియామకానికి మొదట నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. అన్ని కోణాల్లో అధ్యయనం చేసి ముగ్గుర్ని ఎంపిక చేస్తారు. ఆ తర్వాత వివరాలను రాజ్‌భవన్‌కు పంపిస్తారు. వారిని గవర్నర్ పిలిపించి మాట్లాడి.. ఒకరిని వీసీగా నియమిస్తారు. వీసీగా ఎంపికైతే నాలుగేళ్లు విధులు నిర్వర్తిస్తారు.యూజీసీ జారీ చేసిన కొత్త మార్గదర్శకాల మేరకు.. భవిష్యత్‌లో కార్పొరేట్ సంస్థల్లో విధులు నిర్వర్తించిన ఎగ్జిక్యూటివ్స్, సాంకేతిక నిపుణులు, బ్యూరోక్రాట్స్, ఎన్ఐటీ, ఐఐటీల్లో అధికారులుగా ఉన్న వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. యూజీసీ మార్గదర్శకాలపై పలువురు విద్యావేత్తలు విమర్శలు గుర్పించారు. వీసీల పాత్ర భిన్నంగా ఉంటుందని.. విద్యాప్రమాణాలు, క్రమశిక్షణ, కళాశాలల అవసరాలు, పాఠ్యాంశాల పరిశీలన, పరీక్షల నిర్వహణ, పరిశోధనలపై దృష్టి పెడతారని.. కార్పొరేట్, ఇతర అధికారులు అవన్నీ చేయడం సాధ్యం కాదన్నారు. అవగాహన లేని వ్యక్తులను వీసీలుగా నియమిస్తే విద్యా ప్రమాణాలు దిగజారే చేశారు.

# చైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్

**హైదరాబాద్,జనవరి27:** మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నర్వ ఎంపీడీవో టి శ్రీనివాస్ కు ఉత్తమ ప్రతిభా పురస్కారం



**27/1/2025/ నారాయ ణపేట జిల్లా :** నర్వ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నర్వ మండలంలో ఉత్తమ సేవలను కనబరిచి నారాయణ పేట జిల్లాలో నర్వ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచినందుకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గౌరవ జిల్లా కలెక్టర్ నారాయణపేట జిల్లా గారు నర్వ మండల అభివృద్ధి అధికారి టి శ్రీనివాసులు గారికి ది బెస్ట్ ఎంపీడీవో గా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందించడం జరిగింది.గౌరవ జిల్లా కలెక్టర్ నారాయణపేట జిల్లా గారి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నందుకు గాను గౌరవ ఎంపీడీవో శ్రీనివాసులు గారిని పలువురు ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలపడం జరిగింది.మరియు నర్వ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉద్యోగులు,
పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.అలాగే నర్వ మండల ఎంపీడీవో టి శ్రీనివాసులు మాట్లాడుతూ గౌరవ నారాయణపేట జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అం దుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గౌరవ జిల్లా కలెక్టర్ గారికి, ఉన్నతాధికారులకు ప్రజా౹ పతినిధులకు మరియు సహకరించిన మండల ఉద్యోగులందరకి ధన్యవాదములు తెలుపడం జరిగింది.

# జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న ఆత్మకూరు సిఐ శివకుమార్



**27/1/2025/ నారాయణపేట జిల్లా :** అందరినీ ఆప్యాయంగా పలకరించే పెద్దలు ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శివకుమార్ సార్ గారి తమ సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ, అవార్డు అందు కున్న ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ గారికి హృదయపూర్వక అభినందనలుఈ విధం గానే మరెన్నో ప్రశంసలు పొందిపదో న్న తులు పొందాలని భగవంతుని మనసారా కోరు కుంటున్నాను... నమస్తే భారత్ రిపోర్టర్ లక్ష్మణ్

# రక్తదానం చేయడం ప్రాణధానంతో సమానం





**మహబూబ్ నగర్ (జనవరి 27) :** మూసాపేట మండలం చక్రపూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని ఎస్వీఎస్ హాస్పిటల్ మహబూబ్ నగర్ వారు అమ్మికొల్ల దయాకర్ గౌడ్, బోయ ధర్మేందర్, కందూరు శేఖర్, కావలి శ్రీకాంత్, భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్, డీజే అశోక్, చింతకుంట నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా చక్రపూర్ గ్రామస్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. 18 మంది రక్తదానం చేయగా
ఆరోగ్య శిబిరంలో450 మందికి పైగా వైద్య చికిత్సలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానం తో సమానమని అన్నారు.రక్తదానం చేసిన వారిలో బోయ ధర్మేందర్, గవ్వల కార్తీక్ బి. వెంకటేష్,టి. రమేష్,టీ. నరేష్,జి. శివకుమార్,చల్లా అర్చన,చల్ల కమలాకర్ రెడ్డి,ఎస్ . మోని నరేష్,హరీష్ చారి,జి. స్వామి,సల్ల నవీన్ కుమార్,వై. ఆంజనేయులు (ఆటో డ్రైవర్),చింతకుంట ,కావలి మహేష్,కావలి శ్రీకాంత్,డీజే అశోక్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎ. యాదయ్య గౌడ్, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ నారాయణ,గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం



**మందమర్రి:-** ప్రైవేటు ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఎలక్ట్రిషన్ దినోత్సవం సందర్భంగా ఎలక్ట్రిషన్ సంఘం సభ్యులు థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులను సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ ఆల్వా ఎడిసన్ విశేష కృషి అని తెలిపారు. థామస్ ఆల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన జనవరి 27న ఎలక్ట్రిషన్ దినోత్సవంగా పరిగణిస్తూ, ఎలక్ట్రిషన్లు అంతా పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఎలక్ట్రిషన్స్ అందరం ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు పదవులు

**లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా**
**కార్యదర్శిగా షేక్ బషీర్**
**ఉపాధ్యక్షులుగా షేక్ సమీర్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కార్యాలయంలో ముస్లిం హక్కుల పోరాట సమితిలో ముస్లిం సోదరులు చేరడం జరిగింది. వీరికి పదవులను సైతం కట్టబెట్టారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా, కార్యదర్శి షేక్ బషీర్, ఉపాధ్యక్షులు షేక్ సమీర్ లను నియమించి ముస్లిం కండువాలు కప్పి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ లు మాట్లాడుతూ ముస్లిం హక్కుల పోరాట సమితిని జిల్లా కేంద్రంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ముస్లిం సోదరుల చేరిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. ముస్లింల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. రాజకీయాల్లో కూడా ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముస్లింలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు.తెలంగాణలోని గతంలో సీనియర్ మంత్రిగా పనిచేసిన షబ్బీర్ అలీకి ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవిని విమర్శించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**మద్దూరు మండల హిందూ సంఘాల ఐక్యవేదిక**



**మద్దూరు, (జనవరి 27) :** నారాయణ పేట జిల్లా మద్దూరు మండలకేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా ఆదివారం రోజు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జండా వందనం కార్యక్రమంలో భాగంగా స్వత ంత్ర సమర యోధులతో పాటు సరస్వ తి దేవి, భారతదేశ మొట్టమొదటి ప్రధా ని జవహర్లాల్ నెహ్రూ ఫోటోలకు పూజ చేస్తుండగా వీరిద్దరి ఫోటోలు ఇక్కడ ఎందుకు ఉంచారని మద్దూరు కు చెందిన మ్యాత రి విజయకుమార్ మరికొందరు కలిసి హెడ్మాస్టర్ ను ప్రశ్నించగా సరస్వతి దేవిని చదువుల తల్లిగా భావిస్తామని హెడ్మాస్టర్ బదులివ్వగా సరస్వతి దేవి ఎవరికి చదువు చెప్పిందని,, ఎంత చదువుకుందని సరస్వతి దేవిని కించపరిచినట్లుగా మాట్లాడారని హిందూ సంఘాలు మద్దూరు పోలీస్ స్టేషన్లో సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరాయి . అనంతరం మద్దూరు పాత బస్టాండ్ చౌరస్తా దగ్గర రాస్తారోకో చేశారు.

# రివిజనిజాన్ని ఓడించాలి

## ఆధునిక సరికొత్త రివిజనిజాన్ని ఓడించాలని

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ తెలిపారు**



**:-తొర్రూర్ :** సోమవారం మహబూబాబాద్ జిల్లా మండలంలోని మాటేడు గ్రామంలో న్యూ డెమోక్రసీ వైకే వర్గానికి చెందిన పలువురు న్యూ డెమోక్రసీ (పెద్ద చంద్రన్న) పార్టీలో చేరారు. నాయకులు లింగాల లింగాచారి, వల్లపు శ్రీకాంత్ నాయకత్వంలో పలువురు నాయకులు పార్టీలో చేరారు.రాష్ట్ర కార్యదర్శి అశోక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట పంథాను కొనసాగించేందుకు పెద్ద చంద్రన్న వర్గానికి చెందిన న్యూ డెమోక్రసీ పార్టీని ఆదరించాలన్నారు. వైకే వర్గానికి చెందిన న్యూ డెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటాన్ని వదిలి డివిజనిస్టు పంథాలో పయనిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు హామీల అమలుకు కృషి చేయాలని కృషి చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసగిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, నాయకులు గోపన్న, బండపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, జాటోతు బిక్షపతి, రాజా బుర్ర వెంకట స్వాములు చిన్నబోయిన యాకయ్య, పరుశరాములు, గిరిశెట్టి వెంకన్న, సూర సోమయ్య, వల్లపు చిన్న సాయిలు, పిల్లలమర్రి శ్రీను, వల్లపు రామ్మూర్తి, మహంకాళి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి

**నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్**



**:-నెల్లికుదురు :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో మునిగలవీడు గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శ్రీరంగం సోమయ్య దశదినకర్మ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి మరియు నెల్లికు దురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మరియు నెల్లికుదురు మండలం మాజీ జడ్పిటీసి హెచ్ వెంకటేశ్వర్లు శ్రీరంగం సోమయ్య చిత్రపటానికి పూలు వేసి సోమయ్య కుటుంబ సభ్యులను పరామ ర్శిం చారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సహాయసహకారాలు ఎప్పటికి ఉంటాయని ధైర్యం కల్పించారు ఇట్టి కారిక్రమంలో నెల్లికుదురు మండల కాంగ్రెస్ నాయకులు అదేవి దంగా మునిగలవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ



**మద్దూరు,( జనవరి 27) :** నారాయణపేట జిల్లా సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ( ఆర్ ఐ ఏ )" శిక్షణ కార్యక్రమం సోమ వారం నారాయణపేట జిల్లా జిల్లా పరిషత్ :ఉన్నత పాఠశానిడ్జింతలో విజయవంతంగా నిర్వహించబడింది.కార్యక్రమంలో భాగంగా 8వ మరియు 9వ తరగతి విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్పారు. ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు అందించడమే కాకుండా, ప్రతి విద్యాసంస్థకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు శిక్షణ అనంతరం ఏడాది పొడవునా ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లలో పాల్గొంటారని తెలిపారు. అంతేకాకుండా, వారు స్థానిక మరియు వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తారని, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో స్ఫూర్తి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు మరియు హైదరాబాద్ కాలేజ్ ట్రైనర్లు కీలక పాత్ర పోషించారని తెలిపారు . లీడ్ ఆఫీసర్ విద్యార్థులతో మాట్లాడుతూ రోబోటిక్స్ విద్య ద్వారా వారి భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాల్లో ఆవిష్కరణలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

# మృతదేహాన్ని సందర్శించిన జే ఎం ఎం జాతీయ కార్యదర్శి భాస్కర్



**:-నెల్లికుదురు :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరికి చెందిన గాజుల కనకమ్మ(84) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతిచెం దగా మృతదేహాన్ని జాతీయ మాలమ హనాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్,రాష్ట్ర నాయకులు తవ్వల జైపాల్ సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ. కనకమ్మ మరణం అత్యంత బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బొడ్డు అశోక్, జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, మాల మహానాడు నాయకులు మాదరి ప్రశాంత్,మాల ఉద్యోగుల సంఘం నాయకులు యనమల సుధాకర్, మాల యువత జిల్లా నాయకులు యనమల రాకేష్,గ్రామ అధ్యక్షులు పగిడిపల్లి రాములు,నాయకులు బొడ్డు వెంకటేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

# నిర్మల్ పురపాలక ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**తేదీ, జనవరి 27, 2025- నిర్మల్ :** పట్టణంలో మున్సిపల్ ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతగా స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ, నిర్మల్ మున్సిపాలిటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలన్నారు. పారిశు ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, నిర్మల్ మున్సిపాలిటీను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సమయానికి అన్ని రకాల పన్నుల వసూలును పూర్తి చేయాలని అన్నారు. నిర్మల్ మున్సిపాలిటీకి ప్రగతికి సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలని తెలిపారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఇటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ హరిభువన్, పట్టణ ప్రణాళిక అధికారి హరీష్, ఆర్వో అనూఫ్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో సంక్షేమ పథకాలకు గిరిజనేతరులను లబ్దిదారులగా ఎంపిక చేయడం చట్ట విరుద్ధం: ఆదివాసి సేన

**మండలం తాడ్వాయి జిల్లా ములుగు :** తేదీ, 27,01,2025 సోమవారం
ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, మరియు రైతు భరోసా వంటి నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికలో పేసా గ్రామసభలకు ముఖ్యంగా 1996 చట్టం మరియు నిబందనలు, చట్టం, నిబంధనలు పాటించకుండా, గత నాలుగు రోజులుగా జనవరి 21 నుండి 24 వరకు ప్రజాపాలన పేరిట జరిగిన సాదారణ గ్రామసభలలో చదివి వినిపించిన, ప్రచురించిన అర్హుల జాబితాలలో భూబదాలయింపు నిరోధక చట్టం ఎల్.టి.ఆర్-1/59, 1/70, 1359 ఫస్లి చట్టాలకు విరుద్ధంగా ఉన్నటువంటి గిరిజనేతరుల పేర్లు కూడా జాభితాలో చేర్చారు. ఇది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధం అని లిఆదివాసి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయి బాబు గారి ఆదేశాలతో ఈరోజు జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి ఏటూరునాగరం వారికీలిఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ,కో కన్వీనర్ ఆలం శ్రీను పీరిల భాస్కర్ లు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ గౌ.రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారు కూడా ఆదివాసీ సేన సంఘం తరుపున వేసిన గృహలక్ష్మి పథకం కేసు విషయంలో 2023 ద్వారా లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అనునది ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా గ్రామసభల ద్వారా చేయాలని ఉత్తర్వులు కూడా ఇచ్చి ఉన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక అనునది పేసా చట్టం మరియు నిబందనలు, భూబదాలయింపు నిరోధక చట్టం చట్టాలకు లోబడే జరగాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అనర్హత కలిగిన గిరిజనేతరులను కూడా ఎంపిక చేసినారు. ఇలా అనర్హత గల గిరిజనేతరులను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంపిక చేయడం వలన ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వమే అక్రమ వలసలను ప్రోత్సహించినట్లు అవతుంది అని ఆదివాసి సేన నాయకులూ ప్రభుత్వం మరియు అధికారుల తీరును తప్పుబట్టారు. ఇకనైనా పాలక ప్రభుత్వాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పథకాల అమలు విషయంలో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు అనుగుణంగా మాత్రమే కార్యాచరణ ఉండాలి అని అలా కాని పక్షంలో తమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో ఆదివాసి సేన ములుగు జిల్లా సంఘ నాయకులు మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ బందాల పెసా మొబ్లిలైజర్ కొమరం చంద్రయ్య లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో మరో పరువు హత్య

**సూర్యాపేట,జనవరి27:** సూర్యాపేటలోని మామిల్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి హత్యకు హత్యకు గురయ్యాడు. పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాలవ కట్టపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పిల్లల మర్రికి చెందిన నవీన్, కృష్ణ స్నేహితులు. తరచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూ పోతున్న కృష్ణ నవీన్ సోదరి భార్గవిని ప్రేమించాడు. వీరి ప్రేమను భార్గవి తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ఆరు నెలల క్రితం భార్గవిని కృష్ణ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్గవి, కృష్ణ ఇద్దరూ సూర్యాపేటలో కాపురం పెట్టాడు. ప్రేమ పెళ్లిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారిని విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కులాంతర వివాహం చేసుకున్న బంటిపై భార్గవి సోదరుడు నవీన్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి ఫోన్ కాల్ అందుకున్న కృష్ణ భార్యకు ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లాడు. రాత్రి లేట్ అయినా కృష్ణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ నుండి పిల్లల మర్రికి వెళ్లే మూసి కెనాల్ కట్టపై కృష్ణ మృతదేహం పడి ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కృష్ణ బంధువులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగులు మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లు గుర్తులు కన్పిస్తున్నాయి. మృతుడి ఒంటిపై కమిలిన గాయాలున్నాయి. నిందితులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు. భార్గవి సోదరుడు కోట్ల నవీన్ హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కృష్ణ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ హత్యకు ప్రేమ వివాహమే కారణమా, లేక పాత కక్షలే కారణమా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బుమ్రాకు ప్రతిష్టాత్మక పురస్కారం.. తొలి బౌలర్‌గా రికార్డు



టీమిండియా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా అరుదైన గౌరవం దక్కించుకున్నాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నుంచి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అతడు అందుకున్నాడు. గతేడాది క్రికెట్‌లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చిన ఆటగాళ్లకు అవార్డులు ప్రకటించింది ఐసీసీ. అందులో టెస్టు ఫార్మాట్ బెస్ట్ క్రికెటర్ అవార్డుకు ఎంపికయ్యాడు బుమ్రా. తద్వారా చరిత్ర సృష్టించాడీ స్పీడ్‌స్టర్. ఐసీసీ నుంచి టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం అందుకున్న తొలి భారత ఆటగాడిగా అతడు రికార్డులకెక్కాడు. దీంతో అభిమానులు అతడ్ని ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. జట్టు ప్రతిష్టను మరింత పెంచావంటూ మెచ్చుకుంటున్నారు.స్మృతి మంధానకూ అవార్డు!ఐసీసీ అవార్డుల్లో టీమిండియాకు మరో ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. భారత మహిళా స్టార్ బ్యాటర్ స్మృతి మంధానకు అవార్డు దక్కింది. ఐసీసీ విమెన్స్ ఓడీఐ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారానికి ఆమె ఎంపికైంది. దీంతో భారత అభిమానుల సంతోషం డబుల్ అయింది. ఒకవైపు బుమ్రా, మరోవైపు మంధాన టీమిండియా ప్రతిష్టను పెంచడం, క్రేజీ అవార్డులు కొట్టేయడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇక మీదట కూడా వీళ్లు ఇలాగే ఆడాలని.. దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింప చేయాలని కోరుకుంటున్నారు.

# సిన్నర్.. మళ్లీ విన్నర్ టాప్ సీడ్ జానిక్ సిన్నర్ అంచనాలను నిలబెట్టుకున్నాడు

టోర్నీ ఆరంభం నుంచి ప్రదర్శించిన దూకుడును వరల్డ్ నెం.1 జానిక్ సిన్నర్ చివరిదాకా కొనసాగించాడు. డిఫెండింగ్ చాంపియన్ ముద్రకు వన్నె తెస్తూ మరోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నాడు. రెండో సీడ్ జ్వెరేవ్‌తో ఫైనల్‌ను వరుస సెట్లలో ముగించి విజేతగా నిలిచాడు. ఈక్రమంలో ఇటలీ కుర్రాడు ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్నాడు.వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ కైవసం ఫైనల్లో జ్వెరేవ్ ఓటమి విజేతకు రూ. 30.16 కోట్లు రన్నర్‌పనకు రూ. 16.37 కోట్లు మెల్‌బోర్న్: టాప్ సీడ్ జానిక్ సిన్నర్ అంచనాలను నిలబెట్టుకున్నాడు. వరుసగా రెండో ఏడాదీ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో సిన్నర్ (ఇటలీ) 6–3, 7–6 (4) 6–3తో రెండో సీడ్ అలెగ్జాండ్ జ్వెరేవ్ (జర్మనీ)ని చిత్తు చేశాడు. తద్వారా 23 ఏళ్ల సిన్నర్.. 1992–93లో జిమ్ కొరియర్ తర్వాత పిన్న వయస్సులో వరుసగా రెండుసార్లు మెల్‌బోర్న్ పార్క్ విజేతగా నిలిచిన రికార్డును అందుకున్నాడు. మరోవైపు మూడో గ్రాండ్‌స్లామ్ ఫైనల్లోనూ జ్వెరేవ్‌కు ఓటమి తప్పలేదు. ఇంతకుముందు 2020 యూఎస్ ఓపెన్, 2024 ఫ్రెంచ్ ఓపెన్ తుదిపోరులో జర్మనీ ఆటగాడికి నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ పోరులో నెం.1, నెం.2 సీడెడ్‌లు తలపడడం 2019 తర్వాత ఇదే తొలిసారి. ఆ సంవత్సరం నెం.1 నొవాక్ జొకోవిచ్ కూడా వరుస సెట్లలో నెం.2 రఫెల్ నడాల్‌ను ఓడించడం గమనార్హం.



2024 ప్రారంభం నుంచి సిన్నర్ ఐదు ప్రధాన టోర్నీలలో మూడింటిలో టైటిళ్లు కైవసం చేసుకున్నాడు.ఇందులో నిరుటి యూఎస్ ఓపెన్ కూడా ఉంది. ఇక ఈ సమయంలో జానిక్ గెలుపోటముల రికార్డు 80–6కాగా మొత్తం తొమ్మిది టోర్నీలలో విజేతగా నిలిచాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్ సహా గత 21 మ్యాచ్‌ల్లో వరుస విజయాలు సాధిస్తూ వచ్చాడు. ఇంకా..ఓపెన్ ఎరా (1968లో ప్రారంభం)లో.. కెరీర్ ఆరంభంలో ఆడిన 3 గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లోనూ నెగ్గిన ఎనిమిదో ఆటగాడిగా జానిక్ చరిత్ర సృష్టించాడు.సునాయాసంగా..: మ్యాచ్ ప్రారంభం నుంచే జానిక్ సిన్నర్ జోరు కనబర్చాడు. అద్భుతమైన పవర్, నెట్ ప్లేతో జ్వెరేవ్‌ను బెంబేలెత్తించాడు. అయితే రెండో సెట్లో జ్వెరేవ్ కొంతమేర సిన్నర్‌ను ప్రతిఘటించాడు. ఇక..కోర్టు నలుమూలలనుంచి షాట్లు సంధించిన జానిక్ సులువుగా మొదటి సెట్ నెగ్గాడు. జ్వెరేవ్ పుంజుకొని పోరాడడంతో రెండో సెట్ ఉత్కంఠ భరితమైంది. రెండో సెట్‌లో ఓ దశలో జ్వెరేవ్ 5–4తో ముందంజలో నిలిచాడు. కానీ తేరుకున్న సిన్నర్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 5–5తో స్కోరు సమం చేయడంతోపాటు సెట్‌ను టైబ్రేకర్‌కు మళ్లించాడు. టైబ్రేకర్‌లో తిరుగులేని స్థితిలో నిలిచి సెట్‌ను చేజిక్కించుకున్నాడు. అదే ఊపుతో మూడో సెట్‌లో మ్యాచ్‌లో జయకేతనం ఎగుర వేశాడు. 2 గంటల 42 నిమిషాల ఈ మ్యాచ్‌లో జ్వెరేవ్ 12 ఏస్‌లు సంధించగా, జానిక్ ఆరింటికే పరిమితమయ్యాడు. ఇద్దరూ చెరో రెండు డబుల్‌ఫాల్ట్‌లు చేయగా, విన్నర్లలో ప్రత్యర్థి (25)పై జానిక్ (32) ఆధిక్యం చూపాడు.

# చాంపియన్స్ ట్రోఫీ నుంచి జస్ప్రీత్ బుమ్రా అవుట్..? ఫిట్‌నెస్ సాధించడం అద్భుతమే..!



ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. దుబాయిలో జరిగే మ్యాచుల కోసం బీసీసీఐ జట్టును సైతం ప్రకటించింది. 15 మంది సభ్యుల జట్టులో ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు సైతం చోటు దక్కిన విషయం తెలిసింది. అయితే, ప్రస్తుతం బుమ్రా ఫిట్‌నెస్ టీమిండియాను కలవరానికి గురి చేస్తున్నది. చాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడేది కష్టమేనని.. అప్పటి వరకు బుమ్రా వందశాతం ఫిట్‌నెస్ సాధించడం ఓ అద్భుతమేనని ఓ నివేదిక పేర్కొంది. ఆస్ట్రేలియాతో బోర్డర్–గవాస్కర్ టెస్టు సిరీస్‌లో చివరిదైన సిడ్నీ టెస్టు నుంచి బుమ్రా వెన్ను సమస్యతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌కు సైతం దూరమయ్యాడు. వన్డే సిరీస్‌లోనూ రెండు మ్యాచులకు దూరం కానున్నాడు. మూడో మ్యాచ్ వరకు సిద్ధంగా ఉంటాడా? లేదా? అన్న విషయంలో స్పష్టత లేదు.

ఇదిలా ఉండగా.. చాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో చికిత్స కోసం న్యూజిలాండ్‌కు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే, టోర్నీకి ముందు మిస్టరీ బౌలర్ వందశాతం ఫిట్‌గా ఉండే అవకాశాలు చాలా తక్కువగానే ఉన్నాయని.. ఈ క్రమంలో బీసీసీఐ అతనికి బ్యాకప్‌గా ఎవరిని తీసుకోవాలనే విషయంపై తర్జన భర్జనలు పడుతున్నది. బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తే ఒకే.. లేకపోతే బ్యాకప్‌గా హర్షిత్ రాణా.. లేదంటే మహ్మద్ సిరాజ్‌ను చాంపియన్స్ ట్రోఫీకి పంపాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లుగా నివేదికలు పేర్కొన్నాయి. బోర్డుకు చెందిన వైద్యబృందం న్యూజిలాండ్‌లోని షౌటెన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా బీసీసీఐ వర్గాలు తెలిపాయి.బుమ్రాను న్యూజిలాండ్‌కు పంపాలని బోర్డు భావించినా.. అది కార్యరూపం దాల్చలేదు. మిస్టరీ బౌలర్ తప్పుకుంటే.. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ జట్టులో చోటు దక్కించుకున్న హర్షిత్ రాణాను దుబాయికి పంపే ఛాన్స్ ఉంది. బుమ్రా 2022లో గాయం కారణంగా టీ20 ప్రపంచకప్‌కు దూరమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో షౌటెన్ వైద్యసేవలు అందించారు. తాజాగా మరోసారి న్యూజిలాండ్‌లోని షౌటెన్‌తో గాయానికి సంబంధించిన రిపోర్టులు పంపి.. అభిప్రాయం తీసుకోవాలని బీసీసీఐ భావిస్తుంది. ఆయన అభిప్రాయం మేరకు బీసీసీఐ నిర్ణయం తీసుకోనున్నది. వందశాతం ఫిట్‌నెస్ సాధిస్తాడని హామీ ఇస్తే న్యూజిలాండ్‌కు బుమ్రాను పంపాలని.. లేకపోతే అతనికి బ్యాకప్‌గా మరో బౌలర్‌ను తీసుకునే నివేదికలు పేర్కొన్నాయి.

# మూడో టీ20కి టీమిండియా ప్లేయింగ్ 11.. విధ్వంసక బ్యాటర్ రీఎంట్రీ



ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌ను గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది టీమిండియా. తొలి రెండు టీ20ల్లో విజయాలు సాధించి ఐదు మ్యాచుల సిరీస్‌లో 2–0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దీంతో సౌరాష్ట్ర క్రికెట్ స్టేడియంలో జరగనున్న మూడో టీ20 సిరీస్ భారత్‌కు కీలకంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సిరీస్ సూర్య సేన సొంతం అవుతుంది. మంగళవారం జరిగే ఈ మ్యాచ్ కోసం మన జట్టు ఆటగాళ్లు సిద్ధమవుతున్నారు. మరోమారు ఇంగ్లీష్ టీమ్‌ను ఓ పట్టు పట్టాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడో మ్యాచ్‌లో మన ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం..2 మార్పులతో..మొదటి రెండు టీ20ల్లో ఆడిన ఆటగాళ్లతోనే దాదాపుగా మూడో మ్యాచ్‌లోనూ బరిలోకి దిగాలని చూస్తోంది భారత్. అయితే ఒకట్రెండు మార్పులు చోటు చేసుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. బ్యాటింగ్ రాక్షసుడు రమణ్‌దీప్ సింగ్ రీఎంట్రీ ఖాయమని వినిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్లుగా సంజూ శాంసన్–అభిషేక్ శర్మ జోడీనే ఉంటారు. ఫస్ట్ డౌన్‌లో హైదరాబాదీ తిలక్ వర్మ, సెకండ్ డౌన్‌లో సారథి సూర్యకుమార్ యాదవ్ దిగుతారు. ఆ తర్వాత ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ బ్యాట్ పట్టి బరిలోకి దిగుతారు.రీఎంట్రీ పక్కా!పేస్ ఆల్‌రౌండర్‌గా రమణ్‌దీప్ సింగ్‌ను ఆడించడం ఖాయంగా కనిపిస్తోంది. వికెట్లు తీయడంతో పాటు భారీ సిక్సులు బాదడంలో ఈ పంజాబ్ పుత్తర్ సిద్ధహస్తుడు. గత కొన్ని నెలలుగా అతడు జట్టుకు దూరంగా ఉంటున్నాడు. దీంతో ఈసారి అతడు ఎలా ఆడతాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. రమణ్‌దీప్‌కు అవకాశం ఇవ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందట. ఒకవేళ పిచ్‌లో చేంజెస్ కనిపిస్తే వెటరన్ స్పీడ్‌స్టర్ మహ్మద్ షమీని ఫిట్‌నెస్ బట్టి బరిలోకి దింపొచ్చు. అయితే రమణ్‌దీప్ స్పెషలిస్ట్ బ్యాటర్, మీడియం పేసర్ కావడంతో అతడ్ని ఆడించే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. ఇక, ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు చూసుకుంటాడు. ప్రధాన స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ ఆడటం ఖాయం.భారత జట్టు (అంచనా)సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (సారథి), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రమణ్‌దీప్ సింగ్/మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి.

# రోహిత్ బ్లండర్ మిస్టేక్.. ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యాడు



ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి పెద్దగా టైమ్ లేదు. వచ్చే నెలలో ఈ మెగా టోర్నమెంట్ స్టార్ట్ కానుంది. ఐసీసీ ట్రోఫీని మిస్ అవ్వొద్దని అన్ని జట్లు పంతంతో ఉన్నాయి. టీమిండియా కూడా మెగా కప్‌పై కన్నేసింది. టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్నా.. భారత్ మ్యాచులు మాత్రం తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగుతాయి. ఈ టోర్నమెంట్ ప్రిపరేషన్స్‌లో భాగంగానే ఇంగ్లండ్‌తో ఫిబ్రవరి మొదట్లో వన్డే సిరీస్ ఆడనుంది మెన్ ఇన్ బ్లూ. అయితే మెగా టోర్నీకి ముందు కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన బిగ్ మిస్టేక్ గురించి ఇప్పుడు డిస్కషన్స్ ఊపందుకున్నాయి. హిట్‌మ్యాన్ చేసిన ఆ తప్పు ఏంటనేది ఇప్పుడు చూద్దాం..మొదటికే మోసం!చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో పట్టుబట్టి ఇద్దరు స్టార్ బౌలర్లను తీసుకున్నాడు సారథి రోహిత్ శర్మ. అందులో ఒకరు పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా, మరొకరు వెటరన్ స్పీడ్‌స్టర్ మహ్మద్ షమి. అయితే ఈ ఇద్దరూ గాయాల నుంచి పూర్తిగా కోలుకోకపోవడం అభిమానులను టెన్షన్ పెడుతోంది. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో గాయపడిన బుమ్రా ప్రస్తుతం రెస్ట్ తీసుకుంటున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ సమయానికి అతడు 100 శాతం ఫిట్‌నెస్ సాధించడం కష్టమేనని బీసీసీఐ వర్గాల నుంచి లీకులు వస్తున్నాయి. మరోవైపు షమీది కూడా దాదాపుగా ఇదే పరిస్థితి.ఎందుకింత రిస్క్?ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ స్క్వాడ్‌కు సెలెక్ట్ అయ్యాడు మహ్మద్ షమి. కానీ ఇప్పటిదాకా జరిగిన రెండు మ్యాచుల్లోనూ అతడు బరిలోకి దిగలేదు. షమి ఇంకా మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించలేదని, టీమ్‌తో ట్రావెల్ అవుతూ బౌలింగ్ డ్రిల్స్ చేస్తున్నాడని వినిపిస్తోంది. అతడి బౌలింగ్ తీరు, రనప్, ఫిట్‌నెస్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ నిశితంగా గమనిస్తోందని తెలిసింది. పూర్తి ఫిట్‌నెస్ సాధించే వరకు అతడ్ని బరిలోకి దింపే రిస్క్ తీసుకునేందుకు గంభీర్ సిద్ధంగా లేడని సమాచారం. బుమ్రా–షమి కంప్లీట్ ఫిట్‌గా లేనప్పుడు వాళ్లిద్దర్నీ చాంపియన్స్ ట్రోఫీకి ఎందుకు ఎంపిక చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సిరాజ్‌ను ఎందుకు తీసుకోలేదు?బుమ్రా–షమి బరిలోకి దిగితే భారత్‌కు ఎదురుండదని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అయితే వాళ్లు ఫిట్‌నెస్ కారణాల వల్ల ఆడకపోయినా, గాయాలు తిరగబెట్టి టోర్నీ మొత్తానికి దూరమైతే పరిస్థితి ఏంటనే క్వశ్చన్స్ వస్తున్నాయి. మూడో పేసర్‌గా అనుభవజ్ఞుడైన మహ్మద్ సిరాజ్‌ను తీసుకున్నా బాగుండేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గాయాలతో బాధపడుతున్న వారిపై ఆశలు పెట్టుకోవడం సరైనది కాదని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. ఇంజ్యూరీ ప్లేయర్లతో ఇబ్బందేనని తెలిసి కూడా రోహిత్ ఇలా చేయడం బ్లండర్ మిస్టేక్ అని.. గాయాలు తిరగబడితే మొదటికే మోసం వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇంత చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యాడని చెబుతున్నారు. సిరాజ్‌ను బ్యాకప్ బౌలర్‌గా తీసుకోకపోవడం కూడా తప్పేనని కామెంట్స్ చేస్తున్నారు.

# ప్లాన్ ప్రకారమే అటాక్.. తిలక్ మామూలోడు కాదు



క్రికెట్‌లో చేజింగ్ అంత ఈజీ కాదు. అందునా కీలక ఆటగాళ్లంతా చేతులెత్తేసిన వేళ క్రీజులో నిలబడాలంటే దమ్ము ఉండాలి. ప్రత్యర్థి బౌలర్ల కళ్లలోకి కళ్లు పెట్టి చూసే ధైర్యం ఉండాలి. చూస్కుందాం అంటూ సవాల్ విసిరే తెగువ ఉండాలి. తాను ఆడటంతో పాటు అవతలి బ్యాటర్ల నుంచి కూడా కావాల్సిన కాంట్రిబ్యూషన్ రాబట్టే తెలివి ఉండాలి. ఇవన్నీ తనలో పుష్కలంగా ఉన్నాయని నిరూపించాడు హైదరాబాదీ తిలక్ వర్మ. ఇంగ్లండ్‌తో చెపాక్ వేదికగా జరిగిన రెండో టీ20లో 55 బంతుల్లో 72 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో సంచలనం సృష్టించాడు తిలక్. పోయిందనుకున్న మ్యాచ్‌లో జట్టును గెలిపించి కొత్త హీరోగా అవతరించాడు. అయితే ఈ ఇన్నింగ్స్ వెనుక సైలెంట్ స్కెచ్ ఉందని చాలా మందికి తెలియదు.యుద్ధం అలా గెలిచాడు!యుద్ధం గెలవాలంటే మొత్తం ప్రత్యర్థి సైన్యాన్ని ఓడించాల్సిన అవసరం లేదు.. అవతలి రాజు లేదా సేనానిని ఓడిస్తే చాలు అని పెద్దలు అంటుంటారు. అదే ఫార్ములాను అమల్లో పెట్టాడు తిలక్ వర్మ. ఇంగ్లండ్ జట్టు బౌలింగ్ అటాక్‌కు స్పీడ్‌స్టర్ జోఫ్రా ఆర్చర్ ఆయువుపట్టుగా చెప్పొచ్చు. భీకర వేగం, పర్ఫెక్ట్ లైన్ అండ్ లెంగ్త్, రాకాసి బౌన్సర్లతో అపోజిషన్ టీమ్‌ను వణికిస్తుంటాడు ఆర్చర్. అతడ్ని ఆడలేక తోపు బ్యాటర్లు తోక ముడిచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అందుకే అతడి కథ ముగిస్తే చాలు.. ఇంగ్లీష్ టీమ్ ఖేల్ ఖతం అని భావించారు కోచ్ గౌతం గంభీర్–హిట్టర్ తిలక్. ఆర్చర్ బలమైన బౌన్సర్లు, లెంగ్త్ డెలివరీస్‌ను టార్గెట్ చేసి ముందే ప్రిపేర్ అయి బ్యాటింగ్‌కు దిగాడు వర్మ.పథకం ప్రకారమే..!ఆర్చర్‌ను ఎలా ఎదుర్కోవాలి? అతడి బౌలింగ్‌లో ఎటు వైపు బిగ్ షాట్స్ కొట్టాలి? ఎలా అటాక్ చేయాలనేది ముందే సన్నద్ధమై వచ్చాడు తిలక్. రెండో టీ20లో ఆ ప్లాన్‌ను అమల్లో పెట్టి అతడి బౌలింగ్‌లో బౌండరీలు, సిక్సులతో భారీగా పరుగులు పిండుకున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా అతడే రివీల్ చేశాడు. 'ప్రత్యర్థి జట్టు బెస్ట్ బౌలర్‌ను కావాలనే టార్గెట్ చేశా. ఆర్చర్‌ను బాదితే ఇతర బౌలర్లు ఒత్తిడిలో పడతారని తెలుసు. అందుకే ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో నేను అటాకింగ్ కొనసాగించా' అని తిలక్ రివీల్ చేశాడు.వయొలెంట్ ఇన్నింగ్స్!'ఆర్చర్ మీద నేను దాడి చేస్తే ఇతర బ్యాటర్లకు పరుగులు చేయడం సులభతరం అవుతుంది. అందుకే కావాలనే అతడ్ని లక్ష్యంగా చేసుకొని భారీ షాట్లు బాదా. రెండో మ్యాచ్‌లో ఆర్చర్ బౌలింగ్‌లో నేను కొట్టిన అన్ని షాట్లు మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో ప్రాక్టీస్ చేసినవే. అతడి బౌలింగ్ తీరుకు ముందే మానసికంగా ప్రిపేర్ అయి వచ్చా. అందుకే రిజల్ట్ అంత బాగా వచ్చింది' అని తిలక్ చెప్పుకొచ్చాడు. అతడి మాటలు విన్న ఫ్యాన్స్.. ఈ లెఫ్టీ మామూలోడు కాదు అని మెచ్చుకుంటున్నారు. సైలెంట్‌గా ప్లాన్ చేసి వయొలెంట్ ఇన్నింగ్స్ ఆడావని ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇదే జోరు కొనసాగించమని సూచిస్తున్నారు.

# గంభీర్‌కు సంజూ శాంసన్ సవాల్.. కోచ్ అనీ చూడకుండా..




టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్ మంచి జోష్‌లో ఉన్నాడు. ఒకప్పుడు భారత జట్టులో చోటు దొరికితే గొప్ప అనే సిచ్యువేషన్‌లో ఉన్నోడు.. ఇప్పుడు మూడు ఫార్మాట్లలోనూ పర్మినెంట్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆల్రెడీ టీ20ల్లో వరుస సెంచరీలతో అతడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ప్రస్తుత ఇంగ్లండ్ సిరీస్‌లో సంజూ బ్యాట్ నుంచి ఇంకా బ్లాస్టింగ్ ఇన్నింగ్స్ రాలేదు. దాని కోసం అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్‌కు అతడు సవాల్ విసరడం ఆసక్తికరంగా మారింది. అసలేం జరుగుతోందో ఇప్పుడు చూద్దాం..రికార్డుపై గురి!సంజూ శాంసన్ ఓ అరుదైన రికార్డుపై కన్నేశాడు. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌తో జరగబోయే మ్యాచ్‌లో అతడు ఆ రికార్డును బద్దలు కొట్టాలని చూస్తున్నాడు. ఆటగాళ్లు మైల్‌స్టోన్స్ అందుకోవడం, పాత రికార్డులకు పాతర వేయడం, కొత్తవి క్రియేట్ చేయడం మామూలే కదా అని అనుకోవచ్చు. కానీ సంజూ కన్నేసిన రికార్డు హెడ్ కోచ్ గంభీర్ పేరు మీద ఉండటం విశేషం. ఆ రికార్డు మరేదో కాదు.. పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక పరుగుల రికార్డు.దాటడం పక్కా!టీ20 క్రికెట్‌లో గంభీర్ 37 మ్యాచుల్లో 932 పరుగులు చేశాడు. అదే సంజూ శాంసన్ ఇప్పటివరకు ఆడిన 39 మ్యాచుల్లో కలిపి 841 పరుగులు చేశాడు. గౌతీ స్కోరుకు అతడు ఇంకో 92 పరుగుల దూరంలో ఉన్నాడు. క్రీజులో నిలదొక్కుకుంటే అవలీలగా అలవాటు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# ప్రభాస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ అప్‌డేట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని ఫిబ్రవరి 3న విడుదల



చేయనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ (%వీబనెవంష్ట ఖబఋఖేతీ ాఱఅస్త్రప్త%) దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లన అందుకుంది.

## ఈ సారి మైథలాజికల్ జోనర్‌లో.. త్రివిక్రమ్ అల్లు అర్జున్ కొత్త సినిమా వివరాలివే..!



టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ఇంట్రెస్టింగ్ కాంబోల్లో ఒకటి త్రివిక్రమ్ శ్రీనివాస్ – అల్లు అర్జున్ ఇప్పటికే ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన జులాయి, సన్నాఫ్ ఆఫ్ సత్యమూర్తి మంచి హిట్స్‌గా నిలిచాయి. ఇక త్రివిక్రమ్–బన్నీ మరోసారి %ూూా%22 ప్రాజెక్టుతో రాబోతున్నారని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది.శివపార్వతుల పుత్రుడు లార్డ్ కార్తికేయ (సుబ్రహ్మణ్యేశ్వర స్వామి)ప్రయాణం నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమా సోషియో మైథలాజికల్ ఫాంటసీ నేపథ్యంలో ఉండబోతుందని ఓ వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ మూవీ తండ్రీకొడుకుల (శివుడు– కార్తికేయ) పున: కలయికను చూపించబోతుందట. ఇంకేంటి మరి ఇదే నిజమైతే మాటల మాంత్రికుడుగా పేరున్న త్రివిక్రమ్ కాంపౌండ్ నుంచి మరో బ్లాక్ బస్టర్ ఖాయమైనట్టేనని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.గాడ్ ఆఫ్ వార్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించనున్నారని ఇన్‌సైడ్ టాక్. ఏఏ22 అనౌన్స్‌మెంట్ వీడియో కూడా త్వరలోనే రిలీజ్ చేయబోతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.

## 'కింగ్' సినిమాపై అప్‌డేట్‌ని పంచుకున్న షారుఖ్ ఖాన్



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నుంచి గతేడాది ఒక్క సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాలేదన్న విషయం తెలిసిందే. 2023లో పఠాన్, జవాన్, డంకీ సినిమాలతో హిట్లు అందుకున్న కింగ్ ఖాన్ ఆ తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు కనిపించలేదు. అయితే తాజాగా షారుఖ్ కింగ్ అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. మొదట ఈ ప్రాజెక్ట్‌కు అందరూ సుజయ్ ఘోష్ దర్శకత్వం వహిస్తున్నాడు అనుకున్నారు కానీ తాజాగా ఈ ప్రాజెక్ట్ సిద్ధార్థ్ ఆనంద్ చేతిలోకి వెళ్లినట్లు తెలుస్తుంది. సిద్ధార్థ్ ఆనంద్ ఇంతకుముందు షారుఖ్‌తో పఠాన్ అనే సినిమా తెరకెక్కించాడు. అయితే కింగ్ సినిమా నుంచి గత కొన్ని రోజులుగా ఏ అప్‌డేట్ లేదన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి పలు విషయాలను పంచుకున్నాడు షారుఖ్.ఆదివారం దుబాయ్‌లోని ఒక వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన షారుఖ్ మాట్లాడుతూ.. తన అప్‌కమింగ్ ఫిల్మ్ కింగ్ సినిమాపై స్పందించాడు. కింగ్ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్ర దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ చాలా చాలా స్ట్రిక్ట్. పఠాన్ అనే సినిమా కూడా తానే తెరకెక్కించాడు.

# ఇంతకీ శ్యామ్ సీఎస్ పుష్ప 2 ది రూల్‌కు 90 శాతం బీజీఎం స్కోర్ చేశాడా..?

టాలీవుడ్ టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్లలో టాప్‌లో ఉంటారు దేవీ శ్రీ ప్రసాద్ శ్యామ్ సీఎస్ ఈ ఇద్దరు తమ సినిమాలతో టాలీవుడ్ హిట్ సాంగ్ అందించారని తెలిసిందే. అయితే అల్లు అర్జున్–సుకుమార్ కాంబోలో వచ్చిన ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో ఇద్దరి మధ్య పరోక్షంగా వారే నడించిందని చెప్పాలి.పుష్ప 2 కంపోజిషన్ వచ్చేసరికి మేకర్స్‌కు, డీఎస్పీకి మనస్పర్థలు రావడం, ఇతర కారణాల వల్ల ఈ సినిమా టీంతో మరో మ్యూజిక్ డైరెక్టర్ శ్యామ్ కూడా జాయిన్ అయ్యాడు. రిలీజ్‌కు ముందు శ్యామ్ సీఎస్ కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి.పనిని మొదలుపెట్టేముందు నేను స్క్రిప్ట్‌ను చదవలేదు. ఎందుకంటే ఎడిటింగ్ అయిన తర్వాత టీంలో జాయిన్ అయ్యా. అయితే నేను సినిమా మొత్తానికి సంగీతం అందించా. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతంలో మేకర్స్ కొంత భాగాన్ని ఉంచినప్పటికీ.. క్లైమాక్స్ ఫైట్‌తోపాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో 90 శాతం క్రెడిట్ నాదేనన్నాడు శ్యామ్ సీఎస్.పుష్ప 2





భారీ ప్రాజెక్ట్. ప్రేక్షకుల దృష్టికోణంలోనే సినిమాను తెరకెక్కించా. నేను పుష్ప 2 కోసం పైపు పరికరాలను ఉపయోగించాను. ఏఐని ఉపయోగించి వాయిస్‌ని సృష్టించి.. దాని ఇన్‌స్ట్రుమెంటల్‌గా మార్చాను. ఇది ఫ్రెష్ సౌండ్ ఫీల్ ఇస్తుంది. ప్రజలు ఈ సంగీతాన్ని ఆస్వాదిస్తారని ఆశిస్తున్నామని చెప్పుకొచ్చాడు శామ్ సీఎస్. అయితే ఈ సినిమా దేవిశ్రీ ప్రసాద్‌దేనని చెప్పిన శ్యామ్.. నిర్మాణ పనులు త్వరగా ముగించాల్సి రావడంతో మేకర్స్ తనను టీంలోకి తీసుకొచ్చారని శ్యామ్ చెప్పాడు.ఇప్పుడు శ్యామ్ సీఎస్, డీఎస్పీ కంపోజ్ చేసిన ఓఎస్టీలు ప్రేక్షకుల ముందుకొచ్చేశాయి. ఈ నేపథ్యంలో శ్యామ్ సీఎస్ చేసిన కామెంట్స్‌పై మిశ్రమ స్పందన వస్తోంది. శ్యామ్ మొత్తం 16 నిమిషాల 18 సెకన్ల నిడివి గల 18 ట్రాక్స్‌ను షేర్ చేయగా.. డీఎస్పీ ఓఎస్టీ జ్యూక్ బాక్స్ మాత్రం 33 నిమిషాల 29 సెకన్లుగా ఉంది.ఈ లెక్కన దేవీ శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి కీలక సన్నివేశాలతోపాటు మెజారిటీ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడని అర్థమవుతోంది.

మరోవైపు శ్యామ్ సీఎస్ కూడా కీలక సన్నివేశాలకు స్కోర్ అందించనప్పటికీ.. అతను చెప్పినట్టుగా 90 శాతం మాత్రం కాదని అర్థమవుతోంది. దీనిపై నెటిజన్లు కూడా భిన్న రకాలుగా స్పందిస్తున్నారు.

# ఈ విధంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడుపుతున్నారు..? ఇండిగో సంస్థపై మంచు లక్ష్మి ఫైర్

ఇండిగో విమానయాన సంస్థ తీరుపై నటి మంచు లక్ష్మి ఫైర్ అయ్యారు. ఇటీవలే తాను ఇండిగో విమానంలో ప్రయాణించగా.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. తనపట్ల సిబ్బంది ఎంతో దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వరుస ట్వీట్లు పెట్టారు.సిబ్బంది తనతో ఎంతో దురుసుగా వ్యవహరించారని మంచు లక్ష్మి తెలిపారు. తన లగేజీ బ్యాగ్‌ను పక్కకు తోసేసినట్లు చెప్పారు. బ్యాగ్ ఓపెన్ చెయ్యడానికి కూడా అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు. సిబ్బంది చెప్పినట్లు వినకపోతే తన బ్యాగ్‌ను గోవాలోనే వదిలేస్తామని బెదిరించినట్లు చెప్పారు. ఇదో రకమైన వేధింపులు అంటూ ఫైర్ అయ్యారు. తన కళ్లెదుటే సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదని.. ఒకవేళ ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా..? అని ప్రశ్నించారు. ఈ విధంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా




నడపగలుగుతున్నారు.? అంటూ నిలదీశారు. తనతోపాటు కొందరు ప్రయాణికులు కూడా సిబ్బంది దురుసు ప్రవర్తన వల్ల ఇబ్బంది పడినట్లు వివరించారు. ప్రస్తుతం మంచు లక్ష్మి పోస్టులు వైరల్ అవుతున్నాయి.కాగా, ఇండిగో సిబ్బంది తీరుపై మంచు లక్ష్మి అసహనం వ్యక్తం చేయడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో కూడా సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. వారి పనితీరును విమర్శిస్తూ అసహనం వ్యక్తం చేశారు. తిరుపతి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో పర్సు మర్చిపోవడంతో ఇండిగో సిబ్బందిని సాయం అడగ్గా.. వారు స్పందించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో తాను 103 డిగ్రీల జ్వరంతో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అయినప్పటికీ వాళ్లు ఎలాంటి సాయం చేయలేదని.. దీనికి కూడా ఏమైనా ప్రాసెస్ ఉందా..? అంటూ ఇండిగో సంస్థను ట్యాగ్ చూస్తూ వరుస ట్వీట్లు చేశారు.

## గెట్ రెడీ.. నాగచైతన్య, సాయిపల్లవి తండేల్ ట్రైలర్ లాంచ్ ఎక్కడో తెలుసా..?



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య –సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్ చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు.ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.


## 'లుసిఫర్' సీక్వెల్.. మోహన్ లాల్ 'ఎల్ 2 ఎంపురాన్' టీజర్ రిలీజ్




మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్ టోవినో థామసకీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.స్టీఫెన్ నెడుంపల్లి(మోహన్ లాల్)గా ఉండి ఒక సాధారణ జీవితం గడుపుతున్న ఇతడు అసలు ఖురేషీ అబ్రాహం అనే అండల్ వరల్డ్ డాన్‌గా ఎలా ఎదిగాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. మురళి గోపి ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. ఇందులో మోహన్ లాల్ మరింత స్టైలిష్‌గా కనిపించమోతున్నాడు.ఇదిలా ఉంటే.. పృథ్వీరాజ్‌కు దర్శకుడిగా ఇది మూడో సినిమా. మూడు సినిమాల్లో మోహన్‌లాల్ ప్రధాన హీరోగా ఉండటం విశేషం.

# 'హరి హర వీరమల్లు' నుంచి బాబీ డియోల్ ఫస్ట్ లుక్ రిలీజ్

నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా రెండు పార్ట్‌లుగా రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ పార్ట్ శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుంది. మరోవైపు ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్.ఇప్పటికే మూవీ నుంచి పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను వదిలిన చిత్రబృందం తాజాగా విలన్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో



విలన్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. బాబీ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, అందిస్తున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861